జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 15 సంచిక 315 విశాఖపట్నం | బుధవారం 12 జులై 2023 | 8 పేజీలు | వెల : 5.00



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.


## ప్రకాశం జిల్లాలో...

### కాలువలో పడిన బస్సు, ఏడుగురు మృతి

# ఘోర ప్రమాదం



ఒంగోలు : ప్రకాశం జిల్లాలో ఆర్టీసీ బస్సు కాలువలో పడి ఏడుగురు మృతి చెందిన ఘటన ఇవ్వాల (మంగళవారం) తెల్లవారుజామున జరిగింది. పొదిలి నుండి కాకినాడ వెళ్తున్న ఆర్టీసీ ఇంద్ర బస్సు దర్శి సమీపంలోని ఎన్ఎస్పీ కాలువలో పడిపోయింది. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న 47 మందిలో ఏడుగురు అక్కడికక్కడే చనిపోయారు.మృతి చెందిన వారిలో అబ్దుల్ హజిజ్స్ (65), అబ్దుల్ హాని (60), రామేజ్ (40), ముల్లా జానీ (65), షాక్ సాబీనా (35, )మూల్లా నర్సాహన్ (58), షైక్. హీనా (6)గా గుర్తించారు. సంఘటనా స్థలాన్ని జిల్లా ఎస్పీ తోపాటు ఆర్టీసీ అధికారులు సందర్శించి ప్రమాదం జరిగిన తీరును పరిశీలిస్తున్నారు. వివాహ రిసెప్షన్ కోసం కాకినాడకు వెళ్లేందుకు ఓ పెళ్లి బృందం ఆర్టీసీ బస్సుని అద్దెకు తీసుకున్నారు. మొత్తం 40 మంది ప్రయాణికులు ఈ బస్సులో బయలుదేరారు. అయితే.. దర్శి సమీపంలోకి రాగానే, ఎదురుగా సడెన్‌గా ఓ వాహనం వచ్చింది. దాన్ని తప్పించబోతుండగా, బస్సు అదుపు తప్పి, ఎన్ఎస్పీ కాలువలోకి దూసుకెళ్లింది. దీంతో 7 మంది మరణించారు. డ్రైవర్ నిద్ర మత్తు కారణంగా.. ఈ ఘటన సమాచారం అందుకొని.. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.

## జగన్, చంద్రబాబు దిగ్భ్రాంతి



ప్రమాద ఘటనపై సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. వైద్య సేవల్లో ఎలాంటి లోటు ఉండకూడదన్నారు. మృతుల కుటుంబాలకు తోడుగా నిలవాలని సూచించారు.

**చంద్రబాబు దిగ్భ్రాంతి**



ప్రకాశం జిల్లా దర్శి వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో 7 గురు మృతిచెందడపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొదిలి కి చెందిన పెళ్లి బృందం బస్సు కాలువలోకి దూసుకువెళ్లిన ప్రమాదంలో 7గురు ప్రాణాలు కోల్పోవడం తనను కలిచివేసిందని చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన 18 మందికి మెరుగైన చికిత్స అందించాలని చంద్రబాబు నాయుడు కోరారు. వరుస ప్రమాదాలు తీవ్ర ఆవేదన కలిగిస్తున్నాయన్న చంద్రబాబు.బాధిత కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# జగన్ ఆశలపై సుప్రీం నీళ్లు..

## రాజధాని కేసు విచారణ డిసెంబర్ కు వాయిదా



అమరావతి: ఏపీ రాజధాని అమరావతి కేసు విచారణలో బిగ్ ట్విస్ట్ చోటు చేసుకుంది. అమరావతి రాజధాని వ్యవహారంలో దాఖలైన పిటిషన్లపై విచారణను సుప్రీంకోర్టు డిసెంబర్‌కు వాయిదా వేసింది. పూర్తిస్థాయి విచారణ డిసెంబర్లో చేపడతామని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బేలా ఎం త్రివేది ధర్మాసనం వెల్లడించింది. కేసును అత్యవసరంగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ తరపున మాజీ అటార్నీ జనరల్ వేణుగోపాల్ ధర్మాసనాన్ని కోరారు. అయితే, నవంబర్ వరకు రాజ్యాంగ ధర్మాసనాల కేసులు ఉన్నాయని, డిసెంబర్‌లోపు అత్యవసరంగా కేసు విచారణ సాధ్యం కాదని సుప్రీం స్పష్టం చేసింది.మరోవైపు సుప్రీం కోర్టు రిజిస్టరీ తెలిపిన వివరాల ప్రకారం ఈ కేసులో ప్రతివాదులందరికీ నోటీసులు వెళ్లలేదని , ఈ నేపథ్యంలో కేసును విచారించడం సబబు కాదని సుప్రీం కోర్టు తెలిపింది. అయితే, ఇద్దరు ప్రతివాదులు మరణించినట్లుగా తమ వద్ద నివేదిక ఉందని, వారు మినహా మిగతా వాళ్లందరికీ నోటీసులు ఇచ్చామని ఏపీ తరపు న్యాయవాది అత్యున్నత ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అంతేకాకుండా వారిద్దర్నీ ప్రతివాదుల జాబితా నుంచి తొలగించాలని సుప్రీం కోర్టుకు దరఖాస్తు పెట్టుకున్నట్లు కోర్టుకు తెలిపారు. దీనికి సమ్మతించిన ధర్మాసనం వాటి వివరాలను ప్రత్యేకంగా ధర్మాసనం దృష్టికి తీసుకురావాలని ఆదేశించింది. కాగా, ఏపీ రాజధాని కేసును డిసెంబర్ కు వాయిదా వేయడంతో అమరావతి రైతులు అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇది ఇలా ఉంటే సెప్టెంబర్ నుంచి విశాఖ నుంచి పరిపాలన కొనసాగించాలని భావించిన ఏపి ముఖ్యమంత్రి జగన్ ఆశలపై ఈ వాయిదాతో నీళ్లు చల్లినట్టు అయింది.

## పశ్చిమ బెంగాల్ పంచాయతీ ఎన్నికలు

### కాషాయ పార్టీకి షాక్..టీఎంసీకి భారీ ఆధిక్యం



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాషాయ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పెద్దసంఖ్యలో గ్రామ పంచాయతీ సీట్లను పాలక టీఎంసీ కైవసం చేసుకుంటోంది. టీఎంసీ ఏకంగా 16,330 స్థానాలను కైవసం చేసుకుని మరో 3002 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. బీజేపీ కంటే దాదాపు నాలుగు రెట్లు అధికంగా స్థానాలు దక్కించుకుని సత్తా చాటింది.బీజేపీ కేవలం 3790 స్థానాల్లో గెలుపొంది మరో 802 స్థానాల్లో ఆధిక్యం కనబరుస్తోంది. ఇక సీపీఐ పది స్థానాల్లో గెలుపొంది మరో నాలుగు స్థానాల్లో ముందంజలో ఉంది. సీపీఎం 1206 స్థానాలను కైవసం చేసుకుని 488 స్థానాల్లో ఆధిక్యం కనబరుస్తోంది. కాంగ్రెస్ 488 స్థానాల్లో గెలుపొంది 886 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఇక ఆర్ఎస్పీ 36 స్థానాల్లో గెలుపొంది 18 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది.మరోవైపు ఫార్వార్డ్ బ్లాక్ 23 స్థానాలను గెలుచుకుని మరో 11 స్థానాల్లో ముందంజలో ఉంది. పంచాయతీ పోరులో ఓటర్లు తమకు పట్టం కట్టారని టీఎంసీ సంబరాల్లో మునిగితేలుతోంది. మమతా బెనర్జీ సర్కార్ అధికార దుర్వినియోగానికి పాల్పడి గూండాలతో అక్రమాలుక తెరలేపడంతోనే ఈ ఫలితాలు వచ్చాయని బీజేపీ ఆరోపించింది.



## మణిపూర్ హింసకు ప్రభుత్వమే కారణం

### నిగ్గు తేల్చిన నిజ నిర్ధారణ బృందం

### కేసు పెట్టిన ప్రభుత్వం

ఇంఫాల్ : మణిపూర్‌లో చెలరేగిన హింసాకాండకు ప్రభుత్వమే కారణమని ముగ్గురు సభ్యులతో కూడిన నిజ నిర్ధారణ బృందం నిగ్గు తేల్చింది. అయితే వాస్తవాలు బయటపెట్టిన బృందం సభ్యుల పైనే ప్రభుత్వం కేసు నమోదు చేసింది. బృందం సభ్యులు అన్నే రాజా, నిషా సిద్ధూ, దీక్షా ద్వివేదిపై ఈ నెల 8న ఇంఫాల్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైంది. భారతీయ మహిళల జాతీయ సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ)కు చెందిన ఈ ముగ్గురు సభ్యులు గత నెల 28 నుండి ఈ నెల 1వ తేదీ వరకూ మణిపూర్‌లో పర్యటించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యూకు రాజా ప్రధాన కార్యదర్శిగా, సిద్ధూ జాతీయ కార్యదర్శిగా వ్యవహరిస్తున్నారు. ద్వివేది ఢిల్లీకి చెందిన న్యాయవాది. రాష్ట్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించారని, రెచ్చగొట్టేలా వ్యవహరించారని, పరువుకు నష్టం కలిగించారని ఆరోపిస్తూ ఐపీసీలోని వేర్వేరు సెక్షన్ల కింద ముగ్గురిపై కేసు నమోదు చేశారు. విచారణలో తమ దృష్టికి వచ్చిన వాస్తవాలను వీరు విలేకరుల సమావేశంలో వివరించారు.

## రాష్ట్ర వ్యాప్తంగా...

# అంగన్వాడీల నిరసనలు

### విశాఖ, శ్రీకాకుళంలో బలవంతపు అరెస్టులు



యంత్రాంగం: ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, తెలంగాణ రాష్ట్రం మాదిరిగా వేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని ఎపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన 36 గంటలు నిరసన దీక్ష ఏపీ వ్యాప్తంగా మంగళవారం కూడా కొనసాగింది. ఈరోజు ఉదయం విశాఖలోని జివిఎంసి గాంధీ బొమ్మ దగ్గర నుండి కలెక్టర్ కార్యాలయం వరకు అంగన్వాడీలు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. మార్గమధ్యలో జైలు రోడ్డు దగ్గర పోలీసులు అంగన్వాడీలను అడ్డుకున్నారు. బారికేడ్లతో, తాళ్లతో నిరసనకారులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో అంగన్వాడీలు రోడ్డుపైనే బైఠాయించి నిరసన చేపట్టారు. ఆందోళనకారులను ఆర్కే ఎస్వి.కుమార్, పి.మని, ఎం.జగ్గు నాయుడు జగన్ లను, అంగన్వాడీ నేతలు, కార్యకర్తలను పోలీసులు బలవంతపు అరెస్టులు చేశారు.

శ్రీకాకుళంలో అంగన్‌వాడీల ధర్నా.. అరెస్టులు

శ్రీకాకుళం కలెక్టరేట్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు చోటు చేసుకున్నాయి. కలెక్టరేట్ ముట్టడికి బయల్దేరి వెళ్లిన అంగన్వాడీ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ పరిస్థితుల్లో భారీ స్థాయిలో పోలీసులను మోహరించారు. ఈ క్రమంలో పలువురిని పోలీసులు అరెస్టు చేసిన స్టేషన్‌కు తరలించారు.

## వరద బాధిత రాష్ట్రాలకు పిఎం కేర్స్ నుంచి అదనపు సాయం

### కేంద్రానికి ఖర్గే విజ్ఞప్తి



న్యూఢిల్లీ : భారీ వర్షాలు, వరద బాధిత రాష్ట్రాలకు పిఎం కేర్స్ ఫండ్ నుంచి సాధ్యమైనంత అదనపు సాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాలు కారణంగా ఉత్తర భారతదేశంలో ఎక్కువ మంది మరణించడం బాధాకరమని అన్నారు. ఈ మేరకు ఖర్గే ట్వీట్ చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఉన్నప్పటికీ, సహాయక బృందాలు ప్రజల్ని రక్షించే పనిలో ఉన్నాయని తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్‌తో సహా ఇతర రాష్ట్రాలకు కూడా పిఎం కేర్స్ ఫండ్ నుంచి అదనపు సహాయ నిధులను అందుబాటులో ఉంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే కాంగ్రెస్ ఎమ్మెల్యేలందరూ వారి ప్రాంతాల్లో బాధిత ప్రజలకు అన్ని విధాలుగా సహాయం చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ సహాయక చర్యలకు సహకరించాలని అభ్యర్థించారు.




# ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలి..

**సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుంది**

**నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**





పల్నాడు జిల్లా. నరసరావుపేట. రూరల్. జూలై 11 (ప్రజాపాలన ప్రతినిధి.)ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందాలని , సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని నరసరావుపేట శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం జగనన్న సురక్ష" కార్యక్రమము నిర్వహించారు. రొంపిచర్ల గ్రామంలో ప్రభుత్వ సంక్షేమం కోసం రూ 26.55 కోట్లు, 20 కోట్లు రూపాయలతో సచివాలయం బిల్డింగ్, ఆర్.బి.కె కేంద్రం, టీటీడీ కళ్యాణ మండపం మరియు జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు పథకం మరియు పలు అభివృద్ధి కొరకు సుమారు మొత్తం 46 కోట్ల రూపాయలతో ఖర్చు చేశామ 17వ వార్డ్ లోని 2.77 కోట్లలతో సంక్షేమ పథకాలు లబ్దిదారులకు ప్రభుత్వం ద్వారా అందజేయగా, వార్డులోనే అభివృద్ధి కొరకు 43 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మాణం చేశాం.వరవకట్టలోని నూతనంగా నిర్మాణంలో ఉన్న జామియా మసీదు పనులను స్వయంగా వెళ్లి పరిశీలించిన. నరసరావుపేట నియోజకవర్గం సచివాలయంలోని మంగళవారం "జగనన్న సురక్ష" కార్యక్రమాన్ని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మరియు ప్రభుత్వం అధికారుల, పార్టీ నేతలుతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమకు సర్టిఫికెట్లు కావాలని దరఖాస్తు చేసుకున్న వారికి అప్పటికప్పుడే ధృవీకరణ పత్రాలు అందజేశారు..రొంపిచర్ల గ్రామంలో జడ్పీ హైస్కూల్లో లిమరియులి నరసరావుపేట పురపాలక సంఘం పట్టణంలో 17వ వార్డ్ అనగా వరవకట్ట సచివాలయ పరిధిలో జరిగిన "జగనన్న సురక్ష" కార్యక్రమంలో గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గారు హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అందించడంలో రాజకీయాలు, కులాలు, మతాలు, పార్టీలకతీతంగా.. అవినీతికి తావు లేకుండా అమలు చేస్తున్నట్లు తెలిపారు. రొంపిచర్ల మండలంలోని జడ్పీ హైస్కూల్లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రభుత్వ సంక్షేమం కోసం రూ 26.55 కోట్లు, 20 కోట్లు రూపాయలతో సచివాలయం బిల్డింగ్, ఆర్.బి.కె కేంద్రం, టీటీడీ కళ్యాణ మండపం మరియు జల జీవన్ మిషన్ పథకం ద్వారా ప్రతి ఇంటికి మంచినీరు పథకం అభివృద్ధి పలు అభివృద్ధి కొరకు ఖర్చు చేసామని మొత్తం సుమారు 46 కోట్లతో రొంపిచర్ల గ్రామంలో అభివృద్ధి చేశామని వివరించారు. అదేవిధంగా నరసరావుపేట పట్టణంలోని 17వ వార్డ్ లోని 2.77 కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాలు లబ్దిదారులకు ప్రభుత్వం ద్వారా అందజేయగా, వార్డులోనే అభివృద్ధి కొరకు 43 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మాణం చేశాం అని గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం గడిచిన నాలుగున్నర సంవత్సరాలు కాలవ్యవధిలో ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం 99.5 % వాగ్దానాలు నెరవేర్చడం జరిగిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నామని, దీనికోసం గ్రామ వాలంటీర్లు, గ్రామ, వార్డు, నరసరావుపేట మున్సిపల్ అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. 17వ వార్డులోని 609 మంది వివిధ రకాల అర్జీలు ధరఖాస్తు చేసుకోగా, అందులో 514 మందికి ఈ రోజు గౌరవ శాసనసభ్యులు డా. గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చేతులు మీదగా పంపిణీ చేశారు మిగిలినవారికి కూడా సహేతుకమైన వివరణతోపాటు ధ్రువీకరణ పత్రాలు అందించడానికి సాధ్య సాధ్యాలను పరిశీలించాలని సూచించడం జరిగిందన్నారు అనంతరం వరవకట్ట నూతనంగా నిర్మాణంలో ఉన్న మసీదు పనులను స్వయంగా వెళ్లి పరిశీలించారు.ఎక్కడ అవినీతి, లంచాలకు తావు లేకుండా అభివృద్ధే ధ్యేయంగా రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు, స్మశాన వాటికలు అభివృద్ధి కోసం ఖర్చు చేయడం జరిగిందని డాక్టర్ గోపిరెడ్డి తెలిపారు.అనంతరం అర్హత కలిగిన వారికి డాక్టర్ గోపిరెడ్డి చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నత అధికారులు తహసిల్దార్ , ఎండిఓ , కమిషనర్ , ఎంఈ, డిఈ, ఏఈ , వ్యవసాయ అధికారులు, వివిధ శాఖల కార్పొరేషన్ చైర్మన్ లు, డైరెక్టర్లు, ఎంపీపీ లు, జడ్పిటిసి లు, మండలం లోని వివిధ గ్రామాల ఎంపిటీసీలు, సర్పంచులు, వార్డు ఇన్చార్జిలు మెంబర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం నాయకులు, కార్యకర్తలు, మహిళ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# పసుపు మయంగా మారిన పాకాల

**యువగళం సంఘీభావయాత్రలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పులివర్తి సుధారెడ్డి**



తిరుపతి జిల్లా, పాకాల మండలం, ప్రజాపాలన న్యూస్: కుప్పంలో జనవరి 27వ తేదీన యువగళం పాదయాత్ర ను ప్రారంభించి 153 రోజుల్లో దిగ్విజయంగా 2వేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్నారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని గారి సతీమణి పులివర్తి సుధారెడ్డి గారు అన్నారు. మంగళవారం పాకాల పట్టణం, ఆంజనేయ స్వామి ఆలయం వద్ద నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సంఘీభావ యాత్రలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులివర్తి సుధారెడ్డి గారు మాట్లాడుతూ నారా లోకేష్ పంచాయితీ రాజ్ శాఖ మంత్రిగా కొనసాగుతుండగా అభివృద్ధి పై మాత్రమే దృష్టి పెట్టారని అన్నారు. పట్టణాలు, పల్లెల్లో 25వేల కిలోమీటర్లు రోడ్లు వేయిస్తుంటే ప్రతిపక్షంలో ఉన్న నాయకులు భాష రాదు... రాజకీయాలు తెలియవు అంటూ విమర్శలు గుప్పించార న్నారు. ఈ రోజు విమర్శలకు నోళు మూయిస్తూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికితో ముందుకెళు తున్నారని పేర్కొన్నారు. అవాంత రాలు అడ్డంకులు అవరోధాలు సృష్టించినా ప్రజలను నేరుగా కలుస్తూ చట్టాలు, హక్కులు గురించి వివరిస్తున్న ఏకైక వ్యక్తి నారా లోకేష్ అని ప్రశంసించారు. ప్రపంచంలో ఏ పార్టీ అయినా సంక్షేమ పథకాలు అమలు పరుస్తాయని, ఆయా రాష్ట్రాల అభివృద్ధి చెందాలంటే సంక్షేమంతో పాటు అభివృద్ధి ఉండాలి. అదే చంద్రబాబు నాయుడు, జగన్ మోహన్ రెడ్డి కి ఉన్న తేడా అని అన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధి జరిగితేనే ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందన్నారు. 2014 నుంచి 2019 వరకు ఒక్కసారి కూడా చంద్రబాబు నాయుడు కరెంటు చార్జీలు పెంచలేదని గుర్తుచేశారు. 2019 నుంచి ఇప్పటి వరకు 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని తెలిపారు. అలాగే నిత్యావసర ధరల పెరుగుదల, ఎప్పుడు వినని చెత్త పన్నులు కూడా కట్టాల్సిన దుస్థితి నెలకొందన్నారు. వైసీపీ పాలన గురించి ఇంకా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. చెవన్న ఎన్నికలు ముందు అడ్వర్టైజ్మెంట్ లో భాగంగా మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నారు. క్యాంపులు కాకుండా శాశ్వత పరిష్కారం వైపు దృష్టి పెట్టాలి. 400 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తి చేసుకున్న సందర్భంగా పాకాలలో ఆసుపత్రి నిర్మాణానికి శిలాఫలకం వేయించాం. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జరిగితీరుతుంది. ప్రతిపక్షంలో ఉంటూ ప్రతి గ్రామంలో పర్యటిస్తూ సమస్యలను ఎత్తి చూపుతుంటే ఎన్నికలు దగ్గరకు వచ్చాయని కొన్ని పనులు చేపట్టుతు న్నారు. మిగిలిన మండలాల్లో కూడా అలాగే చేపట్టాలి. గడిచిన నాలుగేళ్లలో మంచి పనులు చేసి ఉంటే హర్షించేవాళ్లం. సంతలో వారానికి ఒక పూట భోజనం పెడుతున్నారు. అదే అన్నా క్యాంటీన్ పథకం కొనసాగి ఉంటే పేదల కడుపునిండేది. పార్టీలకు, కులమతాలకు అతీతంగా రూ.5 కే రుచికరమైన భోజనం చంద్రబాబు అందించారు. వైసీపీ ప్రభుత్వంలో ఎక్కువ బాధితులు వారి నాయకులే ఉన్నారు. సర్పంచులు, ఎంపిటీసీలు, వార్డు మెంబర్లు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు పేరుకు మాత్రమే ఉన్నారు. ఎవరు కూడా ప్రజల్లోకి వెళ్లి ఎలాంటి పనులు చేయలేకపోతున్నారు. ఎవరు వ్యక్తిగతంగా తీసుకోకండి. ఇసుక, భూదందాలు భారీగా పెరిగిపోయాయి. వందలు, వేల కోట్లు విలువైన హథిరాంజీ మఠం భూములు స్వాధీనం చేసుకున్నారు. మఠం భూములపై పోరాటానికి సిద్ధమవ్వాలి. గ్రీన్ ట్రిబ్యునల్ కు సంబంధించిన చెరువులు, కాలువలు, కొండలు, గుట్టలన్నీ ఆక్రమించుకున్నారు. 23 కుటుంబాల మఠం భూముల బాధితులు మా వెంట వస్తున్నారు. నాలుగు రోజుల్లో తుమ్మలగుంట మఠం భూముల్లో కూర్చుంటున్నాం. తప్పు తెలుసుకుని స్వాధీనం చేసుకున్న భూములను గౌరవంగా తిరిగి ఇచ్చేయాలి. జగనన్న నాలుగు పదవులు ఇచ్చారు. నాలుగు తరాలకు సరిపడా సంపాదించుకున్నారని పులివర్తి సుధారెడ్డి గారు ఆరోపించారు.

# 'జగనన్న సురక్ష పేదలందరికీ రక్ష... ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు



గోకవరం, జూలై 11, ప్రజాపాలన:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం పేదలందరికీ రక్ష అని జగ్గంపేట నియోజకవర్గం శాసనసభ్యుడు జ్యోతుల చంటిబాబు పేర్కొన్నారు. మంగళవారం గోకవరం మండలం కొత్తపల్లి పంచాయితీ పరిధిలోని సచివాలయం లో 'జగనన్న సురక్ష' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ ఇప్పటికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎదురైన సమస్యలకు పరిష్కారం చూపామని, ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే వాటి పరిష్కారం కోసం 'జగనన్న సురక్ష' చేపడుతున్నామనన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ ఫలాలు అందించడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి లక్ష్యమని స్పష్టం చేశారు. 'జగనన్న సురక్ష' కార్యక్రమం ద్వారా జనన, మరణ, వివాహ, కుల, ఆదాయం వంటి వివిధ రకాలైన 11 సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రంలో కూడా ఇలాంటి సేవలు ఎక్కడా అందించలేదని, ఒక్క ఆంధ్రప్రదేశ్ లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రజల కోసం ప్రభుత్వం ఇంతలా ఆలోచిస్తుంటే ప్రతిపక్ష పార్టీ నాయకులు మాత్రం ఎక్కడ జగన్మోహన్ రెడ్డి కి మంచి పేరు వస్తే తమ రాజకీయ మనుగడ లేకుండా పోతుందోనన్న అక్కసుతో ప్రభుత్వం పై, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై తప్పుడు ప్రచారాలు చేయడానికి శ్రీకారం చుట్టారని విమర్శించారు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా పని చేశా అని చెప్పుకునే చంద్రబాబు పేదల కోసం ఏనాడైనా ఆలోచించాడా ? పేదల కోసం ఏ ఒక్క పథకమైన ప్రవేశ పెట్టాడా అని ప్రశ్నించారు. వైయస్సార్ సీపీ ప్రభుత్వం ప్రజల చెంతకే పథకాలను ఇస్తుంటే, ప్రజలను సోమరిపోతులను చేస్తున్నారన్న మీరు ఏ మొహం పెట్టుకొని ఈ రోజు యాత్రలను చేస్తున్నారని ప్రశ్నించారు. గతంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ రూ.2 కే కిలో బియ్యం ను ఇస్తే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 5.25 చేసిన ఘనుడు చంద్రబాబు అని గుర్తు చేశారు. మినీ మ్యానిఫెస్టో పేరుతో ప్రజలను మోసం చేసేందుకు వస్తున్నారని, టీడీపీ మోసపూరిత హామీలను ఎవ్వరు నమ్మేపరిస్థితిలో లేరని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వంలో ఏం అభివృద్ధి చేసింది లేదని, టీడీపీ ఐదేళ్ల పాలనలో కమీషన్ల కోసం ఆధిపత్యం కోసం కొట్లాడుకోవడమే సరిపోయిందని ఎద్దేవా చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గా జగన్మోహన్ రెడ్డి వచ్చిన నాటి నుండి అభివృద్ధి పరుగులు పెడుతోందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ జనపరెడ్డి సుబ్బారావు (బాబు), వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమంతో పాటు ప్రజల సౌకర్యార్ధం కోసమే జగనన్న సురక్ష



చీరాల, జూలై 11, ప్రజాపాలన : ప్రజా సంక్షేమంతో పాటు, ప్రజల సౌకర్యార్ధం కోసమే, ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి, రాష్ట్రవ్యాప్తంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా, జగనన్న సురక్ష పథకాన్ని ప్రవేశ పెట్టారని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జ్ కరణం వెంకటేష్ బాబు అన్నారు. చీరాల మండలం, రామకృష్ణాపురం-1 గ్రామ సచివాలయం పరిధిలో, జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో, ముఖ్య అతిథిగా వైసిపి చీరాల ఇంచార్జీ కరణం వెంకటేష్, విశిష్ట అతిథిగా బాపట్ల జిల్లా జాయింట్ కలెక్టర్ చామకూరి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్టిఫికెట్ల కోసం ప్రభుత్వకార్యాలయాల చుట్టూ, తిరగాల్సిన అవసరంలేకుండా, మంజూరులో జాప్యం లేకుండా, ధృవీకరణ పత్రాలను సత్వరమే అందించడమే లక్ష్యంగా, జగనన్న సురక్ష కార్యక్రమం ప్రారంభించారన్నారు.జగనన్న సురక్ష కార్యక్ర మంలో భాగంగా, దరఖాస్తు చేసుకున్న వారికి, అధికారులు మంజూరు చేసిన ధ్రువీకరణ పత్రాలను అప్పటికప్పుడే, అక్కడే, అతిధుల చేతుల మీదుగా, దరఖాస్తు దారులకు అందజేశారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సత్తార్, ఎంపిడీఓ నేతాజీ, తహసీల్దార్ ప్రభాకరరావు, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ గోలి నాగరాజు, మాజీ సర్పంచ్ మండా సత్యం, కే బుల్ కృష్ణ, గుర్రం బుజ్జి, దివి జయరావు, గుంటూరు వెంకట సుబ్బారావు, దివి రామ్మోహన్రావు, మాజీ సర్పంచ్ షేక్ ఆజాద్, పసుపులేటి కోటయ్య, కత్తుల దుర్గారావు, నాదెండ్ల కోటేశ్వరరావు, కావూరి బాలకోటి రెడ్డి, ఏపీఎం సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు, జేసీఎస్ మండల కన్వీనర్లు, గృహసారథులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కుందేరు ఆధునీకరణపై ప్రధాన రాజకీయ పార్టీలు తమ వైఖరి ప్రకటించాలి

**సీపీఎం ఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానం**



చీరాల,జూలై 11, ప్రజాపాలన : కుందేలు ఆధునీకరణ, ప్రజా ప్రయోజనాలు కాపాడటం పై, ప్రధాన రాజకీయ పార్టీలు తమ వైఖరిని ప్రకటించాలని, సిపిఎం ఆధ్వర్యంలో, అంబేద్కర్ భవన్లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా కుందేరు ఆధునీకరణ గురించి మాట్లాడుతున్న ప్రధాన రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధులు, దురాక్రమణ గురవుతు న్నా, కుందేరు పట్ల నిర్లిప్తత ధోరణి ప్రదర్శిస్తున్నారన్నారు. కుందేరు పరిరక్షణ-ప్రజాప్రయోజనాలు అనే అంశంపై మంగళవారం స్థానిక అంబే ద్కర్భవన్ లో సీపీఎం ఆధ్వర్యంలో, సిపిఎం కార్యదర్శి నలతోటి బాబూరావు అధ్యక్షతన, రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భం గా పలువురు నాయకులు మాట్లాడుతూ, కుందేరులో ఆక్రమణలు రోజురోజుకూ పెరిగిపోతున్నా, ఆక్రమణ దారులు యథేచ్ఛగా వెంచర్లు వేసి అమ్ముకొంటున్నా, అనధికార కట్టడాలు యథేచ్ఛగా నిర్మిస్తూ ఉన్నా, నివారించాల్సిన అధికారులు, ఆక్రమణదారులకు చట్టబద్ధత కల్పించే తర హాలో, వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వమే పార్కుల నిర్మాణం పేరుతో కుందేరు భూముల్లో కట్టడాలు నిర్మాణం చేయడం చట్ట విరు ద్ధ మన్నారు. సమావేశంలో ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి ఏసురత్నం, చేనేత జన సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు మాచర్ల మోహనరావు, సీపీఎం నాయకులు పి.కొండయ్య, కేవీపీఎస్ అధ్యక్షులు లింగం జయరాజు, టి డిపి పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు, బీఎస్పీ నాయకులు గొర్రెపాటి రవి కుమార్, సమాచార హక్కు చట్టం కార్యకర్త దాసరి ఇమ్మా నియేల్, ఎరుకుల హక్కుల పోరాట సంఘం నాయకులు ఎన్.మోహన్ కుమార్ ధర్మా, అంబేద్కర్ ఉద్యోగుల సంఘం నాయకులు చిరంజీవి, దళిత నాయకులు కంచర్ల చిట్టిబాబు, జనసేన నాయకులు గూడూరు శివరాం ప్రసాద్, బీసీ ఫెడరేషన్ నాయకులు ఊటుకూరి.వెంకటేశ్వర్లు, చేనేత ఐక్యవేదిక నాయకులు శీలం వెంకటేశ్వర్లు, ఐఎల్టిడి ఫెడరేషన్ నాయకులు గోసాల సుధాకర్, నూకతోటి బాబూరావు, కోటి ఇమ్మానియే ల్, కాంగ్రెస్ నాయకులు పుష్పరాజ్, శీలం రవి, దుడ్డు విజయ్ సుందర్, ఎస్.టీ.సెల్ నాయకులు శ్రీకాంత్, కోటా వెంకటేశ్వరరెడ్డి, తదితరు లు పాల్గొన్నారు.

## సహకారం అందిస్తే గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తా: వైసీపీ చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్



చీరాల, జూలై 11, ప్రజాపాలన : గ్రామ పెద్దలు సమిష్టిగా సహకారం అందిస్తే, గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్చార్జి కరణం.వెంకటేష్ బాబు హామీ ఇచ్చారు.వేటపాలెం మండలం, కఠారివారిపాలెం గ్రామంలో, నూతనంగా ఎన్ను కోబడిన గ్రామ కాపుపెద్దలు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్లో, చీరాల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కరణం వెంకటేష్ ని, మర్యాద పూర్వకం గా కలిసి, పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి వెంకటేష్ భరోసా కల్పిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ, గ్రామంలోని ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. ప్రత్యేకించి మత్స్యకారుల అభివృద్ధికి పూర్తి సహకారం అందజేస్తానన్నారు.కార్యక్రమంలో మొదటి కాపు కటారి బిట్ట, రెండో కాపు కటారి సోమయ్య, మూడో కాపు కొండూరి జాలయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మణిపూర్‌లో శాంతి కోసం వైసీపీ క్రిస్టియన్ సెల్ అధ్వర్యంలో క్వొవోత్తులతో ప్రదర్శన



గుడివాడ : ప్రంపచంమంత మణిపూర్‌లో జరుగుతున్న దమనఖండాను ఖడిస్తునప్పటికి మన కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండ నిర్లక్షంగా వ్యవహరరిచండం వల్ల మణిపూర్‌లో ఇప్పటికి 500 మంది ప్రాణలో కోల్పొయరని వారి అత్మకు శాంతి చేకురాలని వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ కృష్ణ జిలా ప్రధాన కార్యదర్శి కెజెవి విక్టర్‌పాల్ అధ్వర్యంలో కొవ్వోత్తులతో శాంతి కోసం ప్రదర్శన చేశారు. మంగళవారం స్థానిక పుల్‌గాస్పిల్ చర్చిలో వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ పట్టణ వైసీపీ అధ్యక్షుడు ఏలేటి విలియంజోషి, పుల్ గాస్పిల్ చర్చి బిషప్ అప్పికట్ల జాషువలతో కలసి వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్టర్‌పాల్ మాట్లాడుతూ మణిపూరులో కొంతమంది ట్రైబుల్స్‌తో కుట్రలు పన్ని క్రైస్తవ చర్చిల్, క్రైస్తవుల పై దాడులు చేయడం భాదకరమన్నారు. ఇప్పటికే మణిపూర్‌లో సుమారు 500 మంది ప్రాణాలు కోల్పొయరన్నారు. కేంద్రప్రభుత్వం ఈ విషయాని పట్టింకోకుండ నిమ్మకు నీరుఎత్తిన విధంగా ఉందని విమర్శించారు. మన రాష్ట్రంలో క్రైస్తవుల కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి చేస్తున్న కృషి మరువలేనిదన్నారు. మణిపూర్‌లో మృతి చెందిన వారి అత్మకు శాంతి కల్గలని కోవోత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ నాయకులు పాస్టర్లు జి.శ్యామ్‌బాబు, మాచర్ల రాజు, మైలవరపు ఆనంద్. కోదమల ఏలీజా, పి.ఆర్ దీక్షితులు, తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ పాద్రయాత్రకు వస్తున్న స్పందనకు వైసిపికి వణుకు - మాజీ ఎమ్మెల్యే రావి



గుడివాడ : టిడిపి యువ నాయకుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజలనుండి వస్తున్న అదరణకు అధికార పార్టీకి వణుకు వస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం నారా లోకేష్ యువగళం పాదయాత్ర 2000 వేల కిలోమీటర్లు చేరుకున్న సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బైపాస్‌రోడ్‌లోని చేపల మార్కెట్ నుండి నెహ్రు చౌక్ వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలోని రాక్షస పాలన కోనసాగుతుందన్నారు. విద్యార్థులకు స్కూల్స్‌కు కాలేజీలకు అవసరమైన సర్టిఫికేట్లు విద్య సవత్సరంలో ఏ ప్రభుత్వం అయిన తొందరగా సర్టిఫికేట్లు అందజేయడం జరుగుతుందని, నేడు మన రాష్ట్రంలో ప్రతి విషయాని గొప్పగ చెపుకునేందుకు జగనన్న కార్యక్రమలు అంటు తాత్సరం చేసుందన్నారు. రాష్ట్రంలో నేడు నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న పట్టించుకోకుండ, లేనిపోని అర్భాటలకు ప్రభుత్వం ప్రజాధన్నాన్ని వృద్దా చేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు చంద్రబాబు పాలన కోసం ఎదురు చూస్తునరని దానికి లోకేష్ పాదయాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందనే రుజువు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దింట్యాల రాంబాబు, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి షేక్ ముజాహిద్, వాణిజ్య విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోకవరపు సునీల్, నాయకులు కొల్లి రమ్య, షయ్యద్ జబీన్, షేక్ జానీషరీఫ్, కంచర్ల సుధాకార్, రామదేణు వేణుబాబు, యార్లగడ్డ సుధరాణి, వేముల సుజాత, మాదల సునీత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాడితే అక్రమ కేసులు



నరసాపురం, జూలై 11 (ప్రజాపాలన ప్రతినిధి) :ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపితే అక్రమంగా కేసులు పెట్టారని ప్రజా సమస్యలపై పోరాటం చేసే వారిపై అక్రమ కేసులు పెట్టడం, అధికార పక్షం ధర్నాలు చేస్తే పహారా కాయడం పోలీసులకు అలవాటుగా మారిందని నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు మంగళవారం ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు. నియోజకవర్గంలో ఎం.పి నిధులతో అభివృద్ధి పనులు చేపట్టకుండా ఎమ్మెల్యే అడ్డుపడటంపై సోమవారం ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి తాను నిరసన తెలుపుతూ సబ్ కలెక్టరుకు వినతిపత్రం అందజేసిన సంఘటనపై పోలీసుల అనుమతి లేకుండా ర్యాలీ నిర్వహించామని తమపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేశారని బండారు మాధవనాయుడు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అండతో వైసిపి నాయకులు మంగళవారం వాలంటీర్లతో గంటల తరబడి జాతీయ రహదారిని దిగ్బంధం చేసి, సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ తగలబెట్టించారని వైసిపి నాయకులకు ఏ సెక్షన్లు వర్తించవా అని ఈ నిరసనను ప్రోత్సహించిన వైసిపి నాయకులపై ఏం చర్యలు తీసుకుంటారని ఆయన పోలీసులను ప్రశ్నించారు. న్యాయాన్ని కాపాడవలసిన పోలీసులు అధికార పార్టీ కార్యకర్తల్లా పనిచేస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేసినందుకు తమపై అక్రమ కేసులు, అధికార పార్టీ నాయకులకు సలాంలు కొట్టడానికే పోలీసులు ఉద్యోగాలు చేస్తున్నారని మాధవ నాయుడు విమర్శించారు.

## నరసరావుపేటలో నల్లపాటి ఆధ్వర్యంలో ...

# అంబరాన్నంటిన యువగళం సంబరాలు

## వందలాది ద్విచక్ర వాహనాలతో భారీ బైక్ ర్యాలీ





పల్నాడు జిల్లా బ్యూరో. నరసరావుపేట. జూలై 11 (ప్రజా పాలన ప్రతినిధి): తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర మంగళవారం 2000 కిలోమీటర్ల మైలురాయిని చేరుకున్న సందర్భంగా.. నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నల్లపాటి రామచంద్రప్రసాద్ (రాము) ఆధ్వర్యంలో యువగళంకు సంఘీభావంగా చేపట్టిన భారీ బైక్ ర్యాలీ విజయవంతం అయ్యింది. రొంపిచర్ల మండలం గోగులపాడు గ్రామం నుండి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ కొనకంచివారిపాలెం, రొంపిచర్ల, అన్నవరం రోడ్, తుంగపాడు, ఇక్కుర్తి, అల్లూరివారి పాలెం, లింగంగుంట్ల మీదుగా నరసరావుపేట పట్టణంలోకి ప్రవేశించింది. ఈ సందర్భంగా పట్టణంలోని గడియార స్తంభం, పల్నాడు రోడ్డులో ఉన్న టీడీపీ వ్యవస్థాపకులు, అన్న ఎన్టీఆర్ విగ్రహానికి నల్లపాటి రాము పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బరంపేట మీదుగా జొన్నలగడ్డ వరకు ఈ బైక్ ర్యాలీ జరిగింది. యువగళంకు సంఘీభావంగా పెద్ద ఎత్తున జరిగిన ఈ బైక్ ర్యాలీ గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో నూతనుత్తేజాన్ని నింపింది. ఈ సందర్భంగా నల్లపాటి రాము మాట్లాడుతూ.. టీడీపీ శ్రేణుల ఉత్సాహం చూస్తుంటే తెలుగుదేశంపార్టీ అప్పుడే అధికారంలోకి వచ్చిందా అనిపిస్తుందని, ఈసారి నరసరావుపేట నియోజకవర్గంలో ఎట్టిపరిస్థితుల్లోనూ భారీ మెజారిటీతో తెలుగుదేశంపార్టీ విజయకేతనం ఎగురవేయబోతుందని ధీమా వ్యక్తం చేసారు. గత నాలుగు పర్యాయాలుగా నరసరావుపేటలో తెలుగుదేశంపార్టీ అధికారంలో లేనప్పటికీ.. ఉప్పెనలా దూసుకొస్తున్న నారా లోకేష్ యువగళంతో పార్టీ శ్రేణుల్లో, కేడర్ లో గెలుపుపై కొండంత నమ్మకం పెరిగిందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచే కాకుండా పట్టణంలోని అన్ని వార్డుల నుండి పెద్ద ఎత్తున తెలుగుదేశంపార్టీ శ్రేణులు ఈ బైక్ ర్యాలీలో పాల్గొనడం నియోజకవర్గంలో టీడీపీ బలాన్ని చాటిందన్నారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయా.. ఎప్పుడు తెలుగుదేశంపార్టీ అభ్యర్థిని గెలిపించుకుందామా.. తద్వారా నారా చంద్రబాబునాయుడు ని ముఖ్యమంత్రిని చేసుకుందామా అని పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ నాయకులు బొడ్డుపాటి పేరయ్య , పచ్చవ క్రిష్ణ, తల్లపునేని బ్రహ్మయ్య, బొల్లా కోటేశ్వరరావు , మాదినేటి అంజయ్య, మండలపు వెంకటరత్నం, జవాజి హరిబాబు, మానుకొండ రామకృష్ణ, పల్లెల వెంకటరత్నారెడ్డి, పల్లెల అంజిరెడ్డి, వడ్లమూడి శంకరయ్య , కోనేటి నరసింహారావు, ఇండ్లమూరి శ్రీను, పొనుగోటి రామారావు, తారపనేని రాంప్రసాద్, తాటన్ బోయిన శివ , రామంజి, సూరబత్తుల నారయ్య , పొందూరి శ్రీనివాసరావు , సూరబత్తుల రామారావు, దావులూరి నాగమల్లేశ్వరరావు , అల్లూరి సుధాకర్ బాబు, వెలమ సుబ్బయ్య , జవ్వాజి ప్రకాశం, జవ్వాజి వెంకటేశ్వర్లు , అల్లూరి శ్రీనివాసరావు, నవీన్ కుమార్ మెడబలిమి, అడుసుమల్లి అప్పారావు, తదితరులతో పాటు సుమారు 1500 మంది కార్యకర్తలు ద్విచక్ర వాహనాలతో స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్న పోలీసులు...!




మచిలీపట్నం, జులై 11 ప్రజాపాలన:జిల్లా వ్యాప్తంగా గంజాయి మరియు మాదకద్రవ్యాల నేరస్తులపై కృష్ణాజిల్లా పోలీసుల ఉక్కు పాదం..! మచిలీపట్నం , జూలై 11 ఆంధ్రపత్రిక. చెడు నడత ప్రదర్శించే యువత తమ ప్రవర్తన మార్చుకోకపోతే పి.డి. యాక్ట్ తో చెక్ తప్పదని కృష్ణా జిల్లా ఎస్పీ పి జాషువా అన్నారు.ప్రజారోగ్యాలతో చెలగాటమాడితే సహించేది లేదని గంజాయి అమ్మినా, సేకరించినా, సప్లై చేసినా, పి.డి. యాక్ట్ తో చెక్ పెడతామని ఎస్పీ పి జాషువా హెచ్చరించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో స్పందన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ పి.జాషువా మాట్లాడుతూ ఎంతోబంగారు భవిష్యత్ ఉన్న యువతను కాపాడుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులదే అని అన్నారు. గంజాయి ముఠా వారి స్వలాభం కోసం గంజాయిని విక్రయిస్తూ యువత ని మాదకద్రవ్యాల బానిసలుగా మారుస్తున్న కరుడుగట్టిన గంజాయి స్మగ్లర్లను ఉపేక్షించబమన్నారు ఏమాత్రం ఉపేక్షించబోమన్నారు. మంగళవారం వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు నిర్వహించి అందులో చిలకలపూడి, కృత్తివెన్ను, గుడివాడ 1. , 2 వ పట్టణ, తాలూకా పోలీస్ స్టేషన్లు , గన్నవరం, ఉంగుటూరు, పెనమలూరు, కంకిపాడు, వీరవల్లి, ఉయ్యూరు టౌన్, రూరల్ మరియు హనుమాన్ జంక్షన్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మొత్తం 45 మంది కరుడు కట్టిన గంజాయి స్మగ్లర్లు %ఏ% పెడ్లర్లు మరియు స్మోకర్స్ ను ఆధీనం లోకి తీసుకొని వారి వద్ద నుండి మొత్తం 51.600 కేజీల గంజాయి ను, స్వాధీన పరచుకొన్నామని తెలిపారు. సులభ సంపాదనే మార్గంగా, లక్ష్యంగా , ముద్దాయిలు ఎన్నుకొని పట్టుబడ్డారన్నారు. ఏ గంజాయి స్మగ్లర్ లు ఎక్కడ ఉన్నా, ఎంతటి వారు అయినా ఉపేక్షించేది లేదన్నారు.గంజాయి ఉనికి గురించి తెలిసిన యెడల సమాచారము చెరవేసిన వారి వివరములు గోప్యముగా ఉంచబడునని అన్నారు. జిల్లా ఎస్పి 9440796400జిల్లా ఏఎస్పి 9440796401 నంబర్స్ కి గంజాయి అమ్ముతూ అనుమానితులుగా ఉన్న వారి సమాచారం తెలియజేయాలన్నారు.తల్లిదండ్రులు తమ యొక్క పిల్లల నడవడిక పై పాకెట్ మనీ ఖర్చు పై, వారి స్నేహితుల పై , ఎల్లవేళలా నిఘా ఉంచి పిల్లలు పెడత్రోవ పట్టకుండా తగు జాగ్రత్త వహించవలసిందిగా జిల్లా ఎస్పీపి జాషువా కోరారు. ఈ కార్యక్రమంలో బందరు డిఎస్పి వై మాధవరెడ్డి, అవనిగడ్డ డి.ఎస్.పి. జిల్లాలోని పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## డెంగ్యూ మలేరియా లాంటి కీటక జనిత వ్యాధుల్ని నివారిద్దాం..! కృష్ణాజిల్లా కలెక్టర్ పి. రాజాబాబు..!



మచిలీపట్నం, కలెక్టరేట్ జులై 11 ప్రజాపాలన:జిల్లాలో డెంగ్యూ, మలేరియా, వంటి కీటక జనిత వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ అపరాధజిత సింగ్, డిఆర్ఓ ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి జగనన్న సురక్ష,జగనన్నకు చెబుదాం, కీటక జనిత వ్యాధుల నియంత్రణ, తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జులై మాసాన్ని డెంగ్యూ వ్యతిరేక మాసంగా పాటిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఇంటింటి జ్వరాల సర్వే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుందన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి కీటక జనిత వ్యాధులు ప్రబలుటకు ముఖ్యంగా దోమలు కారణమన్నారు. వాటి పెరుగుదలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.గ్రామాలు పట్టణాల్లో పారిశుధ్యం పక్కాగా నిర్వహించాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, జిల్లా పరిషత్ సీఈవో ,ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేసే దోమలు వృద్ధి చెందకుండా గట్టి చర్యలు చేపట్టాలన్నారు.ముఖ్యంగా ఏఎన్ఎంలు వెక్టర్ కంట్రోల్ హైజిన్ యాప్ లో చూపిన సమస్యలను ఆయా పంచాయతీ కార్యదర్శులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.ప్రతి శుక్రవారం జిల్లా అంతటా డ్రైడేగా పాటించేలాగా ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కలిగించాలన్నారు.ఈ టెలికాన్ఫరెన్స్లో డి ఎం హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, జెడ్పి సీఈవో శ్రీ జ్యోతి బసు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే దీక్షను విజయవంతం చేయండి

**జిల్లా డీసీసీ అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 10 (ప్రజాపాలన ప్రతినిధి) నరసరావుపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆదేశాలమేరకు డిసిసి అధ్యక్షులు అలెగ్జాండర్ సుధాకర్ అధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా అలగ్జాండర్ సుధాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యునిగా అనర్హతకు గురి చేసిన కారణం రాహుల్ చేసిన జొడో యాత్ర విజయ వంతమయ్యే సరికి భయపడిన ప్రధాని మోడీ రాజ్యాంగ బద్ధ మైన వ్యవస్థ లను తన పలుకుబడితో ప్రభావితం చేసి మోడీ ఇంటి పేరు గల వాళ్ళని అవమానం చేసినారు అని పరువు నష్టము కేసు పెట్టించి రాహుల్ గాంధీ కి శిక్ష పడే లాగున చేసి పార్లమెంట్ సభ్యత్వం రద్దు చేయించి హైకోర్టు లో కూడా వారికి శిక్ష మీద స్టే రాకుండా చేసి వారిని పార్లమెంట్లో అడుగు పెట్టకుండా చేసిన దానికి నిరసన గా బుదవారం విజయవాడ లో ఏపీపీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు నాయకత్వములో జరుగు మౌన దీక్ష కార్యక్రమం నకు అధిక సంఖ్య లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అభిమానులను హాజరు కావాల్సిందిగా అలెగ్జాండర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎస్.ఎం భాష , నరసింహారావు, రవికిషోర్, రమేష్, కాజా ,కొండలు తదితరులు పాల్గొన్నారు.




జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

**సంపాదకీయం**

**బుధవారం 12, జులై 2023**

# 'ఉమ్మడి' లక్ష్యానికి 'హెచ్‌యూఎఫ్' అడ్డు!

ప్రగతిశీల ఉమ్మడి పౌర స్మృతి (యూనిఫామ్ సివిల్ కోడ్ -యూసీసీ) మాత్రమే దేశాభ్యుదయానికి దోహదం చేయగలదు. నీలాంజన రాయ్, టిఎమ్ కృష్ణ, మేజర్ జనరల్ వోమ్ బాత్కేరే, గుల్ పనాగ్, బెజవాడ విల్సన్, ముకుల్ కేశవన్‌లతో కూడిన ప్రముఖ పౌరుల బృందంతో పాటు నేనూ అక్టోబర్ 2017లో ప్రగతిశీల ఉమ్మడి పౌర స్మృతి ముసాయిదా నొకదాన్ని (మాజీ అటార్నీ జనరల్ సోలి సొరాబ్జీ దాన్ని అంగీకరించారు) నాటి 21వ లా కమిషన్ చైర్‌పర్సన్‌కు సమర్పించాం. ఆయన మొదటి వ్యాఖ్య : 'హిందూ అవిభక్త కుటుంబం (హెచ్‌యూఎఫ్)ను రద్దును ప్రతిపాదిస్తున్న నిబంధనను చేర్చడం తప్పనిసరా? అలా చేయడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమవుతాయి'.భిన్న మతాల పర్సనల్ లా (స్వంత మతాచారం ప్రకారం శాసనం. వివాహం, ఆస్తుల వారసత్వం మొదలైన కొన్ని వ్యక్తిగత విషయాలకు సబంధించి ఆయా వ్యక్తుల మతాచారం ప్రకారం వర్తించే శాసనబద్ధ గుర్తింపు కలిగిన నియమ నిబంధనలు)లకు బదులు ఒక ఉమ్మడి స్మృతిని అమలుపరచుకోవడమే శ్రేయస్కరమనేది యూసీసీకి మౌలిక ఆధారాంశం. ఏ విధంగా చూసినా సమానత్వం కంటే ఏకత్వాన్ని అమలుపరచడమే సులభం. భారత్ వంటి సువిశాల, వైవిధ్యపూరిత దేశంలో సమానత్వం గురించిన భావనలు తరచు మారిపోతుండడమే అందుకు కారణమని చెప్పవచ్చు. యూసీసీ సంబంధిత చర్చల్లో పలువురు గోవా రాష్ట్రం అమలుపరుస్తోన్న ఉమ్మడి పౌర స్మృతిని ఒక ఆదర్శ నమూనాగా ప్రస్తావిస్తున్నారు. వాస్తవానికి గోవాలోని పౌర స్మృతి ఉమ్మడి పౌర స్మృతి కానే కాదు. భర్త లేదా భార్య తన భాగస్వామి బతికి ఉండగా హిందువులు రెండవ వివాహం చేసుకునేందుకు గోవా పౌర స్మృతి అనుమతిస్తుంది. ఇతర మతస్థులకు ఇటువంటి స్వేచ్ఛ నిషిద్ధం. పలు నిబంధనలు వివాదాస్పదమైనవి. వాటిని అన్ని మతాలవారూ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. వివాహానికి ముందు ఒప్పందాలు న్యాయబద్ధమైనవే. ఎవరైనా సరే తన సొంత వారసులకు కాకుండా ఇతరులకు సంక్రమింప చేసే ఆస్తుల విషయంలో స్పష్టమైన పరిమితులను గోవా పౌరస్మృతి విధించింది.సరే హిందూ ధర్మశాస్త్రం (హిందూ లా -హిందువులకు మాత్రమే శాస్త్రం. వివాహం, ఆస్తి వారసత్వం, దత్తత, మనోవర్తి మొదలైన విషయాలలో హిందువులకు మాత్రమే వర్తించే వ్యక్తిగత శాసనాలను సమిష్టిగా హిందూ ధర్మశాస్త్రంగా పేర్కొంటారు)లోనూ వైరుధ్యాలు ఉన్నాయి. హిందూ వివాహ చట్టం సమీప బంధువుల మధ్య వివాహాన్ని నిషేధించింది. మేనత్త, మేనమామల బిడ్డలను పెళ్లి చేసుకోవడం దక్షిణ భారతావనిలో పరిపాటి.జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 సమాచారం ఆధారంగా ముంబైలోని 'ఇంటర్నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ పాపులేషన్ సైన్సెస్' నిర్వహించిన ఒక అధ్యయనంలో బహు భార్యాత్వం ఆచారం అన్ని మతాలలోనూ ఉన్నదని, అయితే ఆ ఆచారాన్ని పాటించేవారు అంతకంతకూ తగ్గిపోతున్నారని వెల్లడయింది. ఈ అధ్యయనం ప్రకారం సర్వేలో పాల్గొన్న ముస్లిం స్త్రీలలో 1.9 శాతం మంది తమ భర్తకు మరో భార్య ఉన్నదని చెప్పగా హిందూ మహిళల్లో 1.3 శాతం మంది తమ భర్తకు రెండోభార్య ఉందని అంగీకరించారు. ఈ విషయంలో ప్రాంతాల వారీగా ఆసక్తికరమైన వ్యత్యాసాలు ఉన్నాయి. తెలంగాణలో బహు భార్యత్వాన్ని ఆచరిస్తున్న హిందువుల సంఖ్య ముస్లింల కంటే అధికం కాగా అస్సాంలో ముస్లింలే ఈ విషయంలో అధిక్యతలో ఉన్నారు. బహు భార్యాత్వాన్ని నిషేధించి తీరాలి. ఈ నిషేధాన్ని అన్ని మతాలవారికీ ఎటువంటి మినహాయింపు లేకుండా వర్తింపచేయాలి. మన దేశంలో బాల్య వివాహాలు చట్ట విరుద్ధం. అయితే హిందూ వివాహచట్టం దాన్ని రద్దుచేయలేదు. మైనారిటీ తీరిన వెన్వెంటనే నిర్దిష్ట కాల వ్యవధిలో అటువంటి వివాహాన్ని రద్దు చేసుకునే భారం సదరు బాలిక పైనే ఉన్నది. హిందూ వివాహచట్టం కింద వివాహాన్ని ఒక పవిత్ర బంధంగా గుర్తించి, సమగ్రపరిచేందుకు సప్తపది సంప్రదాయం సరిపోతుంది. భార్య తనతోపాటు నివశించేలా ఆదేశించాలని న్యాయస్థానాన్ని కోరే హక్కు భర్తకు కల్పిస్తున్న నిబంధన కూడా హిందూ వివాహచట్టంలో ఉన్నది. ఈ నిబంధనపై తీవ్ర విమర్శలు ఉన్నాయి. ఇది మహిళల భద్రతకు అవరోధంగా ఉంది.ఇక ఇప్పుడు హిందూ అవిభక్త కుటుంబం (హెచ్‌యూఎఫ్) విషయాన్ని చూద్దాం. హిందూ ధర్మశాస్త్రంలో ఇదొక విశిష్ట వ్యవస్థ. ఒక పురుష పూర్వీకుని సంతతి వారందరూ ఈ అవిభక్త కుటుంబం సభ్యులు అవుతారు. హిందూ అవిభక్త కుటుంబంలోని ఆస్తులలో కుటుంబ సభ్యులు అందరికీ పాలు ఉంటుంది. కుటుంబసభ్యులు ఆస్తి, అప్పులను సమానంగా పంచుకోవాలి. హెచ్‌యూఎఫ్‌ను రిజిస్టర్ చేయించాలి. దీనికి స్వంత శాశ్వత ఎకౌంట్ నంబర్ ఉంటుంది. పన్ను సంబంధిత విషయాల నిమిత్తం దీన్ని ఒక వ్యక్తిగా పరిగణిస్తారు. కుటుంబానికి చెందిన ఆస్తిపై అద్దె హెచ్‌యూఎఫ్ ఖాతాలో జమ అవుతుంది. పన్ను పరిధి నిబంధనల ప్రకారం ఈ ఆదాయాన్ని ప్రత్యేకంగా పరిగణిస్తారు తద్వారా కుటుంబ సభ్యులు భారీ పన్నును చెల్లించవలసిన అవసరముండదు. హెచ్‌యూఎఫ్‌ను రద్దు చేసి తీరాలని లా కమిషన్ తన నివేదికలో సిఫారసు చేసింది. 'హిందువుల ప్రగాఢ మనోభావాల మేరకు ఈ వ్యవస్థను సమర్థించడం సహేతుకం కాదు. దీనివల్ల ప్రభుత్వం భారీ స్థాయిలో ఆదాయాన్ని కోల్పోతుందన్న వాస్తవాన్ని అర్థం చేసుకోవాలి'. హెచ్‌యూఎఫ్‌ల సంఖ్య పెరుగుతుందేగానీ తగ్గడం లేదు. ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించిన గణాంకాల ప్రకారం 2013-14లో రిజిస్టర్ అయిన హెచ్‌యూఎఫ్‌ల సంఖ్య 9,60,004 కాగా 2018-19 నాటికి వాటి సంఖ్య 11,87,180కి పెరిగింది. హెచ్‌యూఎఫ్‌లు స్వతస్సిద్ధంగా అన్యాయపూరితమైనవి. ట్రాన్స్‌జెండర్ల విషయం అటుంచి మహిళల విషయంలోనే మహావివక్ష చూపుతున్న వ్యవస్థ అది. 2005లో సంబంధిత చట్టానికి ఒక సవరణ చేసేంతవరకు హెచ్‌యూఎఫ్‌లో మహిళలు సభ్యులు కావడానికి అనుమతి ఉండేది కాదు. ఆ సవరణ అనంతరం కూడా మహిళలు హెచ్‌యూఎఫ్ కర్త అయ్యేందుకు అవకాశం లేనే లేదు (కుటుంబ ఆస్తిని, ఆ కుటుంబంలోని ఇతర వారసులు ఇచ్చిన అధికారంతో నిర్వహించు సహ వారసుడే కర్త. ఇతనిని ఉమ్మడి కుటుంబ కర్త లేదా నిర్వహణదారు అంటారు. కర్తకు ఉమ్మడి హిందూ కుటుంబ ఆస్తులపై కొన్ని ప్రత్యేక హక్కులు ఉంటాయి) హెచ్‌యూఎఫ్ కర్తగా మహిళలు అయ్యేందుకు అనుమతిస్తూ 2016లో ఢిల్లీ హైకోర్టు ఒక తీర్పు వెలువరించింది. అయితే పన్ను విధింపు శాసనాలకు ఇంతవరకు ఎటువంటి సవరణలు జరగనేలేదు. హెచ్‌యూఎఫ్ రద్దు వల్ల ప్రభావితులు అయ్యేవారు ఆ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తారు. పాలక పక్షానికి కీలక ఓటు బ్యాంకుగా ఉన్న వ్యాపార వాణిజ్యవర్గాల వారే హెచ్‌యూఎఫ్ లబ్ధిదారులుగా ఉన్నారనేది గమనార్హం. భారతీయ జనతాపార్టీకి చిత్తశుద్ధి ఉంటే హెచ్‌యూఎఫ్‌ను రద్దు చేయాలని మజ్లిస్ పార్టీ నాయకుడు అసదుద్దీన్ ఓవైసీ డిమాండ్ చేయడంలో ఆశ్చర్యమేమీ లేదు.

# చెప్పేదొకటి... చేసేదొకటి..!

## కేంద్రానికి అరాచక సంఘపరివార్ మూకలకు మధ్య చెరిగిపోతున్న గీత

సమాజంలో మతపరంగా చీలికలు తీసుకువచ్చి, తద్వారా రాజకీయ ఫలితాలు రాబట్టుకోవాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్ - బిజెపి ఉద్దేశపూరిత కుట్రగా వుంది. ఎన్నికలు సమీపిస్తున్నందున, ఇటువంటి కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటున్నాయి. ప్రభుత్వ అధికారాలను ఉపయోగించి, వారు పాలనా యంత్రాంగం లోని వివిధ విభాగాలు, అధికారుల ద్వారా తమ సైద్ధాంతిక ప్రభావాన్ని విస్తరిస్తున్నారు. తమ ప్రయోజనాలకు వారిని విధేయులుగా వుండేలా చేస్తున్నారు. ప్రపంచ దేశాల ప్రజలను ఆకర్షించడానికి ప్రజాస్వామ్యంపై, సహనంపై ప్రధాని చేసే వ్యాఖ్యలు, మైనారిటీలపై జరిగే ఈ దాడులను కప్పిపుచ్చలేవు. ఇటీవల అమెరికాలో పర్యటన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్రమోడీ, కులం, మతం, వర్గం, వయస్సు లేదా భౌగోళిక ప్రాంతాల ప్రాతిపదికన భారతదేశంలో వివక్ష లేదని చెప్పుకొచ్చారు. కానీ అవన్నీ తప్పని ఆ వెంటనే రుజువైపోయింది. ఈద్ సందర్భంగా మైనారిటీలపై వరుసగా దాడులు, అటువంటి దాడులకు పాల్పడిన వారికి బహిరంగంగా లేదా రహస్యంగా ప్రభుత్వం రక్షణ కల్పించడం చూస్తుంటే, బిజెపి ప్రభుత్వం చెప్పే మాటలకు, చేతలకు అస్సలు పొంతన లేకపోవడం కనిపిస్తోంది. జూన్ 24న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసి 24 గంటలు కూడా గడవక ముందే, కాశ్మీర్ లోని పుల్వామా జిల్లా లోని జాదూరా గ్రామంలో గల మసీదులోకి భారత సైన్యానికి చెందిన ఒక మేజర్ నేతృత్వంలో సైనికులు ప్రవేశించారు. అక్కడున్న వారిచేత బలవంతంగా 'జై శ్రీరాం' అంటూ నినాదాలు చేయించారు. అదే గ్రామంలోని అతి పెద్ద జామియా మసీదును కూడా వారు ధ్వంసం చేశారని ఆరోపణలు వచ్చాయి. తద్వారా మత స్వేచ్ఛ హక్కును వారు అణచివేశారు. సైన్యం వంటి లౌకికవాద సంస్థ లౌకికవాద భావజాలంతో సంబంధం లేకుండా, ఇటువంటి పక్షపాత ధోరణితో వ్యవహరించడం, రాజ్యాంగాన్ని ఉల్లంఘించడం చూస్తుంటే... ప్రస్తుత ప్రభుత్వ నేతృత్వంలో ప్రభుత్వ సంస్థల తీరుతెన్నులెలా వున్నదీ స్పష్టంగా అర్థమౌతోంది. అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా విమర్శలు చేసిన నేపథ్యంలో మోడీని సమర్థించడంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఒకవైపు బిజీగా వున్నారు. మరోపక్క ముంబయికి 150 కిలోమీటర్ల దూరంలో జూన్ 25న గొడ్డు మాంసం తీసుకెళుతున్నాడన్న కారణంతో ఒక యువకుడిని కొట్టి చంపడం ప్రభుత్వం పాటించే సంయమన విధానాలకు ప్రత్యక్ష సాక్షిగా వుంది. ముంబయి-నాసిక్ ప్రాంతాల మధ్య కేవలం 15 రోజుల వ్యవధిలో ఇటువంటి ఘటన జరగడం ఇది రెండవసారి. రెండు కేసుల్లోనూ దాడికి గురైంది పసమందా ముస్లింలే. ఈ రెండు ఘటనలు ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి ద్వంద్వ ప్రవృత్తిని తేటతెల్లం చేస్తున్నాయి. కానీ పసమందా ముస్లింల ప్రయోజనాల కోసం



పనిచేస్తున్నది తానేనని చెప్పుకోవడానికి, చూపించుకోవడానికి ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి పోటీపడుతున్నాయి. ఈ రెండు సంఘటనల్లోనూ బాధితులు రోజువారీ కూలీలు, నిరుపేద కుటుంబాలకు చెందినవారు. వీరు మాంసం, కూరగాయలు రవాణా చేస్తూ బతుకీడుస్తారు. గో రక్షకులుగా చెప్పుకునే పది, పదిహేను మంది గూండాలు వీరిపై దాడి చేశారు. రాష్ట్రీయ బజరంగ్ దళ్ నేతృత్వంలో వీరు పనిచేస్తారు. జంతువుల పట్ల క్రూరంగా వ్యవహరించడాన్ని నివారించే చట్టం కింద బాధితులపై మహారాష్ట్ర పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. అయితే ఇక్కడ వారు జంతువులను రవాణా చేయడంలేదన్నది వాస్తవం. ప్రభుత్వ యంత్రాంగంపైన, మత వివక్షను మరింత పెంచడంపైన సంఘ పరివార్ భావజాల ప్రభావం ఎలా వుంటుందో చెప్పడానికి మరో ఉదాహరణగా దీనిని చెప్పుకోవచ్చు. షిండే-ఫడ్నవిస్ ప్రభుత్వ హయాంలో, ఈ గోరక్షక ముఠాలు బరితెగిస్తున్నాయి. దాడులకు పాల్పడే గోరక్షకులు హంతకుల అవతారమెత్తారు. మహారాష్ట్రలో ఇలా జరగడమిదే ప్రథమం. రెండో సంఘటన జరిగిన రెండు రోజుల తర్వాత, మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ పోలీసులకు హుకుం జారీ చేసే వరకూ వెళ్లారు (అసలు ఆయనకు ఇలా ఆదేశాలు చేయడానికి అధికారమే లేదు). తప్పుడు ఆరోపణలపై గోరక్షకులను వేధించవద్దని ఆయన పోలీసులకు సూచించారు. ఇది విచారకరం. గో రక్షకుల వెనుక వీరి మద్దతు ఎలా వుందన్నది ఈ సంఘటనతో స్పష్టమవుతున్నది. వారిని కాపాడడం కోసం చివరకు తమ రాజ్యాంగ పదవులను కూడా దుర్వినియోగపరుస్తున్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీలను ఇలా వేధించడం, కొట్టి చంపడం వంటి ఘటనలు జరుగుతున్న తీరు ఆందోళనకరం. మహారాష్ట్రలో ఈ సంఘటన జరిగిన కొద్ది రోజుల తర్వాత, బీహార్ లోని సరాన్ జిల్లాలో ఈద్ సందర్భంగా మరో దాడి జరిగింది. ఇక్కడ బాధితుడు 55 ఏళ్ళ వికలాంగుడైన ముస్లిం డ్రైవర్. సమీపంలోని ఫ్యాక్టరీకి జంతువుల ఎముకలను తీసుకెళుతుంటే ఆ డ్రైవర్‌ను కొట్టి చంపేశారు. మందులు తయారుచేసే ఫ్యాక్టరీలో ఉపయోగించడానికి ఈ ఎముకలను తీసుకెళుతున్నారు. ఈ ఫ్యాక్టరీ గత 50 ఏళ్ళుగా నడుస్తోంది. ఉత్తరాఖండ్‌లో, పురోలాలో ముస్లింల దుకాణాలను లక్ష్యంగా చేసుకుని, వాటిని మూసేయించేలా ఒత్తిడి తీసుకువచ్చారు. ఆ తర్వాత, మిగిలిన ముస్లింలను కూడా వెంటాడసాగారు. ఈద్ సందర్భంగా ఒకచోట గుమికూడి, నమాజ్‌లు చేయవద్దని, చివరకు వారి ఇళ్లలో కూడా చేయకూడదని విశ్వహిందూ పరిషత్, ముస్లింలను ఆదేశించింది. ఫలితంగా, ముస్లింలందరూ పురోలా, బార్కోట్ పట్టణాలకు దూరంగా దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో గల అడవుల్లో పండగ రోజున నమాజ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. గుజరాత్ లోని ముంద్రాలో ఈద్ రోజున, ప్రైవేటు స్కూల్ ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేశారు. విద్యార్థులు నెత్తిపై టోపీలు ధరించి, ఈద్-అల్-అదాపై నాటకాన్ని వేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో బాగా వైరల్ అయింది. దాంతో ఆ స్కూలు ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకున్నారు. ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకునేలా జిల్లా విద్యాశాఖాధికారిపై ఒత్తిడి తీసుకువచ్చారు. ఈ చర్యను సమర్థించుకుంటూ జిల్లా ప్రాథమిక విద్యాధికారి, ముస్లింలు ధరించే టోపీలను హిందూ విద్యార్థులను పెట్టుకోమని కోరడం హీనమైన పనని వ్యాఖ్యానించారు. సమాజంలో మత విద్వేషం ఎంతలా పాతుకుపోయిందో చెప్పడానికి ఇదొక ఉదాహరణ. అంతకంటే ముఖ్యంగా, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ప్రభుత్వ అధికారులు సైద్ధాంతికంగా ఎంతలా భ్రష్టు పట్టిపోయారనేది మరింత స్పష్టంగా తెలియచేస్తోంది. మత విద్వేష వ్యాప్తి కేవలం కొన్ని పరిధులకే పరిమితం కావడం లేదు. 'భారత్‌లోని పలువురు హుస్సేన్ ఒబామాల' గురించి జాగ్రత్త తీసుకోవడానికి తాము ప్రాధాన్యత ఇస్తామని అస్సాం ముఖ్యమంత్రి హిమంత్ బిశ్వ శర్మ వంటి వారు చెబుతున్నారంటే...కేంద్ర ప్రభుత్వానికి, ఆర్‌ఎస్‌ఎస్, బజరంగ్ దళ్ వంటి మత సంస్థలకు మధ్య గల విభజన రేఖ అదృశ్యమైపోతోంది. ముస్లింలు ఎంతమాత్రమూ సమానులు కారని ఆయన స్పష్టంగా చెబుతున్నారు. వారు కేవలం రెండో తరగతి పౌరులు మాత్రమేనని పేర్కొంటున్నారు. పైన చెప్పుకున్న ఘటనలన్నీ ఈద్ వేడుకల సందర్భంగా చోటుచేసుకున్నవే. అవేమీ యాదృచ్ఛికంగా జరిగినవి కావు. హిందూ ఉత్సవాలైనా, ముస్లిం పండగలైనా హిందుత్వ శక్తులు జరిపే దాడులు మైనారిటీలకు భీతిగొలిపే సందేశాన్ని ఇవ్వడానికి ఉద్దేశించే వుంటాయి. "మీకు జీవించడానికి ఎలాంటి హక్కులూ లేవు, మా ఆదేశాలకు అనుగుణంగానే మీరు నడవాలి. మిమ్మల్ని రక్షించేది ఏదీ లేదు." అన్నదే ఆ సందేశం సారాంశం. సమాజంలో మతపరంగా చీలికలు తీసుకువచ్చి, తద్వారా రాజకీయ ఫలితాలు రాబట్టుకోవాలన్నదే ఆర్‌ఎస్‌ఎస్-బిజెపి ఉద్దేశపూరిత కుట్రగా వుంది. ఎన్నికలు సమీపిస్తున్నందున, ఇటువంటి కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటున్నాయి. ప్రభుత్వ అధికారాలను ఉపయోగించి, వారు పాలనా యంత్రాంగం లోని వివిధ విభాగాలు, అధికారుల ద్వారా తమ సైద్ధాంతిక ప్రభావాన్ని విస్తరిస్తున్నారు. తమ ప్రయోజనాలకు వారిని విధేయులుగా వుండేలా చేస్తున్నారు. ప్రపంచ దేశాల ప్రజలను ఆకర్షించడానికి ప్రజాస్వామ్యంపై, సహనంపై ప్రధాని చేసే వ్యాఖ్యలు, మైనారిటీలపై జరిగే ఈ దాడులను కప్పిపుచ్చలేవు. ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని పరిరక్షించాలంటే మైనారిటీలపై జరిగే ప్రతి దాడిని తప్పనిసరిగా వ్యతిరేకించాల్సిన, ప్రతిఘటించాల్సిన అవసరముంది. ఫాసిస్టు తరహా హిందుత్వ శక్తులు పాల్పడుతున్న హింసాత్మక చర్యలకు వ్యతిరేకంగా ప్రజలను సంఘటితపరచడానికి వామపక్ష, ప్రజాస్వామ్య శక్తులు నిరంతరంగా కృషి చేయాలి.

# దేశ సేవలో ప్రవాసుల భాగస్వామ్యం పెంచేదెలా?

ప్రపంచవ్యాప్తంగా ఇవాళ తెలుగు ముద్రలు ప్రతిచోటా ఉన్నాయి. దాదాపు ప్రతిదేశంలోనూ స్థిరపడిన, వృత్తి ఉద్యోగ వ్యాపారాలు నిర్వహిస్తున్న తెలుగువారు అనేకులు ఉన్నారు. అన్నిదేశాల్లో ప్రతి రంగంలోనూ తెలుగువారి ముద్ర మనకు కనిపిస్తుంది. తెలుగు ప్రజలు కష్టించి పని చేస్తారనే పేరు కూడా తెచ్చుకున్నారు. అందుకు తగ్గట్టే పలువురు ఉన్నత స్థానాలకు ఎదుగుతున్నారు. రాజకీయ పదవుల్లో కూడా రాణిస్తున్నారు. ప్రవాసులుగా జీవిస్తున్న తెలుగువాళ్ల ఎదుగుదల, ఉన్నతి అంతిమంగా తెలుగునేల వికాసంపై ప్రభావం చూపిస్తున్నాయి. విదేశాలలో బాగా సంపన్నులుగా ఎదిగిన తెలుగువారు, సొంత ప్రాంతాల్లో, సొంత డబ్బులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఏటా తెలుగు ప్రాంతాల్లో సేవా కార్యక్రమాల రూపేణా ఖర్చవుతున్న ఎన్నారై తెలుగువారి సొమ్ము వందల కోట్ల రూపాయలలో ఉంటుందంటే అతిశయోక్తి కాదు. కేవలం సేవా కార్యక్రమాలు మాత్రమే కాదు, విదేశాల్లో ఎదిగినవారు స్వదేశంలోనూ పరిశ్రమలు పెడుతున్నారు. వ్యాపారాలు ప్రారంభిస్తున్నారు. సొంత ప్రాంతాల్లో వందల వేల మందికి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నారు. ఉదాహరణకు అమరరాజా గల్లా రామచంద్రనాయుడు, భారత్ బయోటెక్ కృష్ణ యెల్లా తదితరులు ప్రవాసులుగా అమెరికా నుంచి స్వదేశానికి తిరిగివచ్చాక ఈ ప్రస్థానం సాగిస్తున్నారు. ఈ రకంగా తెలుగువారు ప్రవాసులుగా ఎదుగుతున్న ప్రతి పరిణామమూ తెలుగు ప్రాంత అభివృద్ధికి నేరుగానే కారణం అవుతోంది. విదేశాలలోని వారు సంఘాలుగా ఏర్పడి సమీకృత సేవలందించడం కూడా జరుగుతోంది. దాదాపుగా తెలుగువారున్న ప్రతి దేశంలోనూ ఒక తెలుగు సంఘం ఉంటుంది. కొన్నిచోట్ల ఎక్కువ సంఘాలు కూడా ఉంటాయి. అగ్రరాజ్యం అమెరికాలో సుమారుగా అయిదు లక్షల పైచిలుకు తెలుగువారు ఉన్నారనేది ఒక అంచనా! ఇంత భారీ సంఖ్యలో ఉన్నప్పుడు అక్కడ తెలుగు సంఘాలు కూడా అనేకం ఏర్పడ్డాయి, పని చేస్తున్నాయి. వారి ఎజెండాలో ఖచ్చితంగా తమ సొంత రాష్ట్రంలో సేవా కార్యక్రమాలు చేయడం అనేది విధిగా ఉంటుంది. అలాంటప్పుడు ఎన్ని ఎక్కువ సంఘాలు ఏర్పడితే మాత్రం నష్టమేముంది. తెలుగు ప్రాంతానికి మరింత విస్తృతమైన సేవ అందుతుంది.కేవలం సేవా కార్యక్రమాలు మాత్రమే కాదు. తెలుగు భాష సాహిత్యం సంస్కృతీ వైభవాలను పరిరక్షించే దిశగా కూడా ప్రవాస తెలుగు సంఘాల కృషి అనన్యమైనది. అమెరికాలో తొలి తెలుగు సంస్థ 'తానా' ఈ దిశగా అందరికీ మార్గనిర్దేశం చేసిందనే చెప్పొచ్చు. ఆటా, నాటా వంటి అనేక ఇతర సంఘాలు ఇలాంటి సత్కార్యక్రమాలను అనుసరిస్తున్నాయి. ఈ కార్యక్రమాల నిర్వహణ మీద మాత్రమే కాకుండా, కరోనా లాంటి క్లిష్ట కాలంలో మరిన్ని రకాల సేవలను సొంత ప్రాంతాలకు ప్రవాస తెలుగు సంఘాలు అందించడాన్ని మనం గమనించాలి.ఎన్నారైల సేవలను వినియోగించుకోవడంలో దాదాపుగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టిపెడుతున్నాయన్నమాట వాస్తవం. అలాగే వారి సమస్యలను గురించి ఆలోచించడానికి ప్రత్యేక విభాగాలను కూడా ఏర్పాటు చేస్తున్నాయి. కేరళ ప్రభుత్వం నోర్కా రూట్స్ పేరుతో ఏర్పాటుచేసిన విభాగం పెద్దసంఖ్యలో విదేశాలకు వెళ్ళే మలయాళీలకు మంచి సేవలు అందిస్తోంది. కేంద్ర ప్రభుత్వం కూడా ప్రతి ఏటా ప్రవాస భారతీయ దివస్?ను నిర్వహిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉండగా ఏపీఎన్ ఆర్టీఎస్ (ప్రవాస తెలుగు సంఘం) పేరుతో ఒక వ్యవస్థను ఏర్పాటుచేశారు. ప్రవాసుల అవసరాలను తీర్చడానికి ఇవి పని చేస్తున్నాయి. కానీ ఇవి పరిమితమైన సేవలను మాత్రమే అందిస్తూ, పరిమిత ఫలితాలను మాత్రమే రాబడుతున్నాయి. కేవలం ప్రవాసుల అవసరాలు తీర్చడం మాత్రమే కాదు, తెలుగు రాష్ట్రాల అభ్యున్నతిలో, వివిధ విభాగాల అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రవాస తెలుగు వారిని పూర్తి స్థాయిలో భాగస్వాముల్ని చేసేందుకు ఇంతకంటే వ్యవస్థీకృతమైన విధానం అవసరం ఉంది.

## ప్రభుత్వంతో సమావేశాలకు వెళ్లే నాయకులు ఉద్యోగుల సమస్యలపై మాట్లాడండి: వినుకొండ రాజారావు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ప్రభుత్వం, జాయింట్ స్టాఫ్ కౌన్సిల్లో మెంబర్లుగా ఉన్న ఉద్యోగ సంఘాలను మాత్రమే చర్చలు ఆహ్వానించడం పరిపాటి అని, అయితే ప్రభుత్వం చర్చలకు రమ్మని ఆహ్వాని స్తుంది, కాని ఆ చర్చలలో ఉద్యోగులకు అనుకూలంగా నాయకులు మాట్లాడకుండా మౌనం వహిస్తూ, సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం లేదని సాధారణ ఉద్యోగులు భావిస్తున్నందున 13వ తేదీన చర్చలకు వెళ్ళనున్న సంఘాల నాయకులుమౌనం వీడి ఉద్యోగుల సమస్య పై మాట్లాడమని,అనేక సమస్యలతో ఉన్న ఉద్యోగులు వాటి పరిష్కారానికి మార్గం దొరుకుతుందని ఎంతో ఆశతో ఉన్నారని,అందులోనూ త్వరలో ఎన్నికల సీజన్ కూడా రాబోతున్నందున మా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆశిస్తున్న ఉద్యోగుల ఆశలను అడియాశలు చేయకుండా నాయకులు సమావేశంలో మాట్లాడాలని,ఇచ్చిన మాటకు కట్టుబడి అనేక హామీలు నెరవేరుస్తున్న ముఖ్యమంత్రి గారి దృష్టికి ఉద్యోగుల సొంత ఇంటి విషయం తీసుకుని వెళ్ళడం లోసంఘాల నాయకులు విఫలమైనారని, ఈసారైనా ఉద్యోగి సొంత ఇంటిపై ఇచ్చిన హామీ, ఉద్యోగి పదవీవిరమణ అనంతరం ప్రతి ఉద్యోగికి సొంత ఇంటి నిర్మాణం జరిపి ఏకంగా తాళం ఇస్తానన్న ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి హామీపై కనీసం నాయకులు మాట్లాడకపోవడం చాలా బాధాకరమని,ప్రభుత్వ హామీపై మాట్లాడలేనప్పుడు ఉద్యోగుల పక్షాన సమావేశాలకు వెళ్ళడం ఎందుకని,ఇప్పటికైనా ఉద్యోగుల సొంత ఇంటి ఈ ఒక్క హామీనైనా నెరవేర్చుమని పట్టుపట్టి నాయకులు సాధించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వినుకొండ రాజారావు ఆశాభావం వ్యక్తం చేశారు.

## హజ్రత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గాలో చాదర్ సమర్పించిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఈఏడాది మొదటి నెలలో కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాలచెంత తొలి అడుగుతో ప్రారంభమైన యువగళం జనగళమై, మహా ప్రభంజనమై, అరాచక పాలకుల గుండెల్లో సింహస్వప్నమై ప్రజలను చైతన్యపరుస్తూ లక్ష్యం దిశగా దూసుకుపోతోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జలవనరుల శాఖ మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు అన్నారు. టీడీపీ యువనే నారా లోకేశ్ యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్ల చారిత్రాత్మక మైలురాయికి చేరుకున్న తరుణంలో ఎన్టీఆర్ జిల్లా కొండపల్లి మున్సిపాలిటీ హజ్రత్ సయ్యద్ షా బుఖారి బాబా దర్గాలో ముస్లిం మైనారిటీ అనుబంధ విభాగ నేతలతో కలిసి చాదర్ సమర్పించారు. ఈ మేరకు దేవినేని ఉమామహేశ్వర రావును దర్గా ముతవల్లీలు సాదరంగా ఆహ్వానించగా సుఫిమత గురువులు అల్తాఫ్ బాబా ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ నారా లోకేష్ గారు ప్రజలను చైతన్యపరుస్తూ యువ గళం లక్ష్యం దిశగా దూసుకుపోతోందన్నారు. ప్రజల కష్టాలు వింటూ కన్నీళ్లు తుడుస్తూ సాగుతున్న యువగళం పాదయాత్ర నేడు కావలి అసెంబ్లీ నియోజకవర్గం కొత్తపల్లి వద్ద చారిత్రాత్మక 2వేల కి.మీ. మజిలీకి చేరుకోవడం మరపురాని ఘట్టంగా అభివర్ణించారు. యువగళం విజయాన్ని కాంక్షిస్తూ దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొనడం సంతోషదాయకంగా ఉందని పేర్కొన్నారు.

## కొండపల్లి అడవిని కొట్టేసిన మైలవరం వీరప్పన్, పునికి చెట్లను కొట్టేశాడు



మైలవరం, ప్రజాపాలన ప్రతినిధి: ప్రపంచ ప్రసిద్ధి చెందిన కొండపల్లి బొమ్మలను ప్రశ్నార్ధకం చేశాడు మైలవరం వీరప్పన్ మైలవరం వీరప్పన్ బావమరిది, అనుచరులు కొండలు, గుట్టలు స్వాహా చేశారు, ప్రకృతి సంపదను ధ్వంసం చేశారు. పునికి చెట్లను పరిరక్షించాలని, వీళ్ళ అవినీతిని ఎత్తి చూపుతున్న నన్ను దారి మళ్ళించి కారు అద్దాలు పగులకొట్టి అక్రమ కేసులు పెట్టి రాజమండ్రి సెంట్రల్ జైలులో పెట్టారు.వీరి కేసులకు భయపడే ప్రసక్తే లేదు, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే కొండపల్లి బొమ్మలకు పూర్వ ఖ్యాతి తీసుకువస్తాం. తెదేపా నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు

# సైఫాబాద్‌లో మాస్టర్ కీ ఛానల్ విలేకరుల శిక్షణా తరగతులు...







హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): బహుజన ఛానల్ మాస్టర్ కీ విలేకరుల శిక్షణా తరగతులు సైఫాబాద్ లోని డిక్కీ కాంప్లెక్స్ లో జరిగాయి. ఈ కార్యక్రమానికి మాస్టర్ కీ ఛానల్ రిపోర్టర్స్ కోఆర్డినేషన్ ఇంచార్జీ ఎస్. వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా,ముఖ్య అతిధిగా హాజరైన స్నేహ సంస్థల,మాస్టర్ కీ టీవీ ఛానల్ చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు,సీనియర్ జర్నలిస్ట్ నారాయణమూర్తి మాస్టర్ కీ ఛానల్ రిపోర్టర్ లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలను అందరి ముందుంచడమే ఛానల్ ముఖ్య ఉద్దేశ్యం అని, సమస్యలు చూపిస్తే సరిపోదని ఆ సమస్య పరిష్కారం కావడం కోసం ప్రజల్లో చైతన్యం తెచ్చేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా రిపోర్టర్లకు కొన్ని సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో మొదట మాస్టర్ కీ ఛానల్ రిపోర్టర్స్ కోఆర్డినేషన్ ఇంచార్జీ ఎస్. వెంకటేశ్వర్లు విలేకరుల నుంచి సమస్యలు, సలహాలు, సూచనల స్వీకరించారు.అనంతరం డెస్క్ ఇంచార్జీ పురుషోత్తంన్యూస్ గురించి, వీడియోలు గురించి, లింకుల గురించి, స్టోరీల గురించి వివరించారు.వెంకటేశ్వర్లు స్టోరీల గురించి, మూడు ప్రోగ్రాంలకు సంబంధించిన వివరాలను వివరణాత్మకంగా ఎలా పంపాలో తెలుపగా,దుర్గప్రసాద్ వార్తలు, ప్యాకేజీలు, స్టోరీలు, న్యూస్ మార్కెటింగ్ పద్ధతి గురించి వివరించారు. సీనియర్ కెమెరామెన్ హుసేన్ కెమెరా మెలకువలు తెలుపగా,మాస్టర్ కీ ఛానల్ ఏపీ ఇంచార్జ్ గురజాల శ్రీనివాస్,తెలంగాణ ఇంచార్జ్ బురాన్ ప్రభాకర్ ,మాస్టర్ కీ టీవీ అడ్వైజర్ జగదీష్ లు పాల్గొని విలేకరులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో రెండు తెలుగు రాష్ట్రాల మాస్టర్ కీ ఛానల్ రిపోర్టర్లు పాల్గొన్నారు.

# అంగన్వాడీల వేతనాలు పెంచాలి..!

### 36 గంటల నిరసన దీక్ష నేటితో పూర్తి

### ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపు

### జిల్లా కలెక్టరేట్ వద్ద 36 గంటల నిరసనలు నేటితో పూర్తి



మచిలీపట్నం, కలెక్టరేట్ జులై 11 ప్రజాపాలన: అంగన్వాడీలకు తెలంగాణ కన్న అదనంగా వేతనాలు పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ ఇవ్వాలని ఐసిడిఎస్ కు బడ్జెట్ పెంచాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) పిలుపుమేరకు సోమవారం నుండి ప్రారంభించిన 36 గంటల నిరసన కార్యక్రమం మంగళవారం సాయంత్రం 6 గంటలకు పూర్తయింది. జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద వంటావార్పుతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ 36 గంటల నిరసన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా దాదాపు 5 వేల మందికి పైగా హాజరై తమ నిరసన గళాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు నిర్మల జ్యోతి మాట్లాడుతూ ఐసిడిఎస్ పరిరక్షణ కోసం అంగన్వాడీలకు ఉద్యోగ భద్రత , కనీస వేతనం పెన్షన్, పిఎఫ్ , గ్రాట్యుటీ అమలు చేయాలని ఇతర పెండింగ్ సమస్యలు పరిష్కారం చేయాలని జులై 10న కోర్కెల దినం సందర్భంగా దేశవ్యాప్తంగా పోరాటాలు ఉధృతం చేయాలని అఖిల భారత కమిటీ పిలుపుమేరకు ఈ 36 గంటల నిరసన కార్యక్రమం చేపట్టామని తెలిపారు. నిర్మల జ్యోతి మాట్లాడుతూ గత 48 సంవత్సరముల నుండి గర్భిణీలకు , బాలింతలకు చిన్నపిల్లలకు అనేక సేవలందిస్తున్న అంగన్వాడీలకు కనీసం ఉద్యోగ భద్రత కల్పించలేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనం పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ అమలు చేయాలని ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని 36 గంటలు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించిందన్నారు. ఈ నిర్ణయం మేరకు ధర్నాలో పాల్గొంటున్నామని అన్నారు. అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు అందరూ పాల్గొని జయప్రదం చేయడం ఆనందదాయకంగా ఉందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ రమాదేవి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి తొమ్మిది సంవత్సరాలైనా అంగన్వాడీల సమస్యల పరిష్కారం చేయలేదని అన్నారు. ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా సెంటర్లు కుదించడానికి నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ప్రభుత్వ విధానాల వల్ల పెట్రోల్ డీజిల్, గ్యాస్, వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగాయి కానీ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు నయా పైసా కూడా పెరగకపోవడం దారుణమన్నారు. యూనియన్ నిర్వహించిన అనేక పోరాటాల ఫలితంగా 2018 లో అంగన్వాడీ వర్కర్లకు 1500 రూపాయలు హెల్పర్ కి 750 రూపాయలు మినీ వర్కర్ కు 1250 పెంచుతున్నామని ప్రకటన చేసిన ప్రభుత్వం ఇంతవరకు అమలు చేయలేదని అన్నారు. 2017 నుండి టీఏ బిల్లులు చెల్లించడం లేదని 2022 ఏప్రిల్ 25న అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా అంగన్వాడీ ఉద్యోగులకు 1972 చట్టం ప్రకారం గ్రాట్యూటీగా అర్హులని తెలియజేసిందని తెలిపారు. ప్రైవేటీకరణ విధానంలో భాగంగా రకరకాల యాపులు తెచ్చి పని భారం పెంచడం బాధాకరమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 2023 -24 వ సంవత్సరానికి ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల 26 లక్షల మంది అంగన్వాడి వర్కర్లు హెల్పర్లతో పాటు కోటి మందికి పైగా ఉన్న స్కీం వర్కర్లకు ప్రయోజనం కలగలేదని అన్నారు. అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతాము అన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతగా మిగిలిందన్నారు. సెంటర్ల నిర్వహణకు పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి అంగన్వాడీలు నెట్టబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్ ఎంఎస్కే, ఎమ్మార్వో ఎండిఓ రాజకీయ నాయకులు, ఇలా అనేకమంది విజిట్ల పేరుతో అంగన్వాడీలను అనుక్షణం అవమానిస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ అయిదు లక్షలు ఇవ్వాలని, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలని, అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయాలని , హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50 సంవత్సరాలు పెంచాలని , ప్రమోషన్లలో రాజకీయం అరికట్టాలని వేతనంతో కూడిన మెడికల్ న్యాన్ సౌకర్యం కల్పించాలని సీనియార్టీ ప్రకారం వేతనాలు ఇవ్వాలని సూపర్వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలని తదితర డిమాండ్లతో కలెక్టరేట్ వద్ద నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ రవి, ఉపాధ్యక్షులు పోలి నాయుడు, పెద్ద ఎత్తున అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టి, బిసి ,మైనారిటీ లకు పెద్ద పీట టీడీపీ హయాంలోనే సాధ్యం: మాజీ ఎస్సీ ఎస్టి కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరిప్రసాద్



కొండపల్లి ప్రజాపాలన ప్రతినిధి: టీడీపీ యువగళం పాదయాత్ర 2000 కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా కొండపల్లి లో మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు చేపట్టిన సంఘీభావ పాదయాత్ర లో భాగంగా ఎస్సీ, ఎస్టీ, కమీషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరిప్రసాద్ నుకలిసిన స్థానిక కొండపల్లి ఎస్టీ నాయకులతో ఆయన మాట్లాడుతూ మళ్ళీ మనం దళిత గిరిజన సంఘాల కు చేసిన పథకాలగూర్చి మరోసారి తెయజేసి అందరినీ ఒకేతాటిపై తీసుకురావటానికి స్థానిక నాయకులు కృషి చేయాలని ఆయన అన్నారు. టిడిపి హయాంలో దళిత గిరిజన సంక్షేమ పథకాలతో ఎంతో మందికి సంక్షేమ కార్యక్రమాలు నిర్వహించామన్నారు.పోలవరం ప్రాజెక్టును78%పూర్తి చేసి ఘనత మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కే దక్కుతుంది. ఎంతోమంది పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చారు. వారికి ఆర్ అండ్ ఆర్ నిధులను మంజూరు చేసి వారిని ఆదుకున్నామన్నారు. ముంపు ప్రాంతాల నివాసితులను ఆదుకోవాలని పార్టీ అధినాయకత్వం ఆదేశాలమేరకు అందరిని ఆదుకునేందుకు టీడీపీ పార్టీ ముందుంటుందని ఆయన అన్నారు. దళిత బడుగు బలహీన వర్గాలకు చెందినవారికి వ్యాపారాలు నిర్వహించుకునేందుకు 100%పూర్తి సబ్సిడీ లతో కూడిన పథకాలు అమలుచేశారు.ఎస్సీ ఎస్టీ లకు సబ్సిడీలపై వాహనాలు, మంజూరు చేసిన ఘనత టీడీపీ కే దక్కుతుందన్నారు.కొండపల్లి ఎస్టీ కాలనీలో కమ్యూనిటిహాల్ నిర్మాణానికి సంబంధించి తెలుగు దేశం పార్టి హయాంలో ఏర్పాటు చేశామన్నారు.చిరువ్యాపారులకు 100% సబ్సిడీ లతో ఒక్కొక్కరికి 20,వేల నుండి 50, వేలరూపాయల వరకుపూర్తి సబ్సిడీ లతో కూడిన రుణాలిచ్చి ఆదుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ ఎస్టీ రాష్ట్ర నాయకులు మేడా శ్రీనివాసరావు , సీనియర్ నాయకులు రాగా జమలయ్య, కంపా కోటేశ్వరరావు, కంపా సాంబయ్య, ఎస్టి మహిళా సంఘాల నాయకులు చినుకూని విజయ తదితరులు పాల్గొన్నారు..

## చదలవాడ జయరాం బాబు చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో బాస్కెట్ బాల్ పోటీలు



గుంటూరు:ప్రజాపాలన ప్రతినిధి: జులై 7,8,9 తేదీల్లో గుంటూరు నగరం లోని ఎన్టీఆర్ స్టేడియంలో స్వర్గీయ మాజీ శాసనసభ్యుడు చదలవాడ జయరాంబాబు గారి స్మారకార్థం నిర్వహించిన రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలు ప్రారంభించిన స్థానిక MLC లేళ్ల అప్పిరెడ్డి ప్రారంభించారు. ఈ టోర్నమెంట్ లో 14 జట్లు పాల్గొనగా ప్రధమ విజేతగా AC కాలేజి జట్టు 15000 రూపాయల ప్రోత్సహక బహుమతి ,రెండవ విజేతగా YSR హెల్త్ యూనివర్సిటీ జట్టు 10000 రూ.ల మూడవ విజేత 5000. బహుమతులు గెలుచుకున్నారు.మహిళా విజేతలకు 10000,5000,3000 ల చొప్పున ట్రస్ట్ వారు బహుమతులు అందచేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సాజిల GDCC బ్యాంక్ చైర్మన్ శ్రీ రాతంశెట్టి రామాంజనేయులు అర్బన్ బ్యాంక్ చైర్మన్ దానబోయిన శ్రీనివాస్ ట్రస్ట్ చైర్మన్ చదలవాడ రఘుబాబు సుదాని మోహన్ రఘురాం మనోజ్ కుమార్ పాల్గొని బహుమతులు అందజేశారు.ఈ క్రీడా కార్యక్రమం ఆద్యంతం ఆసక్తిగా నగర వాసులను అలరించింది.

# ఎమ్మిగనూరు అభివృద్ధిలో శూన్యం: టిడిపి

## రౌండ్ టేబుల్ సమావేశంలో టిడిపి నేతలు




ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి: ఎమ్మిగనూరు నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని, ప్రస్తుత పాలకులు ఏమాత్రం కృషి చేయడం లేదని టిడిపి నేతలు పేర్కొన్నారు. ప్రజాశక్తి దినపత్రిక 43 వ వార్షికోత్సవం సందర్భంగా ప్రజాశక్తి జిల్లా ఇంఛార్జి నరసింహా,డివిజన్ ఇంచార్జ్ యం.రంగయ్య, నియోజకవర్గ రిపోర్టర్ దేవేంద్ర మూర్తి ఆధ్వర్యంలో.. మంగళ వారం స్థానిక వైష్ణవి కళాశాల యందు ఏర్పాటుచేసిన ఎమ్మిగనూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశానికి మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్,ఆం.ప్ర.రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ... ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి దామోదరం సంజీవయ్య, కోట్ల విజయభాస్కర రెడ్డిలు ప్రాతినిధ్యం వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, పరిశ్రమల చేనేత పితామహుడు పద్మశ్రీ మాచాని సోమప్ప నడియాడిన నేలని తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంనకు జీవ నాడి అయిన ఆర్డీఎస్ కుడి కాలువ నిర్మాణం, ఎల్.ఎల్.సి అండర్ గ్రౌండ్ పైప్ లైన్ , గుండ్రేవుల ప్రాజెక్టుల పనులను ప్రారంభించేలా పార్టీలకతీతంగా జగన్ సర్కారుపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. చేనేతలకు ఉపాధి కల్పించేలా టెక్స్ టైల్స్ పార్క్ ను ఏర్పాటు చేయాలని, చర్మకారులను ఆదుకునేందుకు లెదర్ పరిశ్రమను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బనవాసి దగ్గర ఉన్న ఫారెస్ట్ భూముల్లో... అగ్రికల్చర్, ఇంజనీరింగ్ కళాశాలలను నిర్మించాలని కోరారు. ఎమ్మిగనూరు పట్టణానికి రింగ్ రోడ్డుతో పాటు పట్టణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు రెండవ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను నిర్మించాలని కోరారు. పట్టణంలో సోమప్ప సర్కిల్ చుట్టూ.. మెరుపు తీగల లైట్లు చేయడం కాదు శివారు ప్రాంతాలలో, మురికివాడలలో రోడ్లు, డ్రైనేజీలు,నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలన్నారు.

ఫ్లోరైడ్ గ్రామాలను గుర్తించి మంచినీటి సౌకర్యంను పైపులైన్లు ద్వారా అందించాలని తెలిపారు. నందవరం మండలంలో ఉన్న ఎత్తిపోతల పథకాలను అన్నింటిని వాడుక లోకి తీసుకురావాలని కోరారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మిగనూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధిపై ప్రతిపాదనలను మాజీ కేంద్రమంత్రి కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి గారి ద్వారా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి అమలుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, వివిధ ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాలు నేతలు పాల్గొన్నారు.

## సేవలను చేరువ చేసేందుకే జగనన్న సురక్ష



మొగల్తూరు, జులై 11 (ప్రజాపాలన ప్రతినిధి) :అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలకు అందిస్తూ ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు.మంగళవారం మొగల్తూరు మండలం మొగల్తూరు 3, 4 సచివాలయాలు, మోడి గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జిల్లా జాయింటు కలెక్టరు ఆకస్మిక తనిఖీలు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న సాంకేతిక కారణాలతో సంక్షేమ పథకాలు అందని అర్హులందరికీ సమగ్రంగా, సంపూర్ణంగా సంక్షేమ పథకాలను అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అన్నారు. వాలంటీర్లు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి ఆ కుటుంబానికి ఏమైనా సర్టిఫికెట్లు కావాలా, ఏమైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా తెలుసుకొని సచివాలయాల్లో తెలిపి పరిష్కరించి జగనన్న సురక్ష శిబిరాల్లో అందిస్తారని చెప్పారు. ఏ ఒక్క కారణంతో కూడా అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కాకూడదని వారి గడపవద్దకే ప్రభుత్వ సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. మొగల్తూరు సచివాలయం పరిధిలో 350 కు పైగా సర్వీసులను అందిస్తున్నట్లు జగనన్న సురక్షకు అను సంధానంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సురక్ష శిబిరాల్లో ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్లతోపాటు వారి సమస్యలను జగనన్నకు చెబుదాం పోర్టలులో నమోదు చేస్తూ పరిష్కరించేందుకు చర్యలు చేపట్టమన్నారు. జగనన్నకు చెబుదాంలో నమోదైన సమస్య స్థితిగతులను ప్రజల ఇంటి వద్దకే వెళ్లి వారికి వివరించి పరిష్కార మార్గం చూపుతున్నట్లు జాయింటు కలెక్టరు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఏపిడి విజయ లక్ష్మి, తహశీల్దారు జి. అనితాకుమారి, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## వాలంటీర్లుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన పవన్ కళ్యాణ్ ని తక్షణమే అరెస్ట్ చేయాలి: ఇల్లాపు వెంకట్ జగన్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జులై 11:జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ వాలంటీర్లు వింతంతువులు మరియు పెళ్లికాని యువతులు డేటా అంతా తీసుకెళ్ళి అసాంఘిక శక్తులు కు అందిస్తున్నారని,దీనిని ఆసరాగా తీసుకుని వాళ్ళు హుమన్ ట్రాఫికింగ్, అత్యాచారాలు ఇలా మహిళలపై ఘోరాలు జరుగుతున్నాయి వీటికి వైసిపి ప్రభుత్వం నియమించిన వాలంటీర్లు కారణం అని ఎలాంటి సాక్ష్యాధారాలు లేకుండా వారి మనోభావాలు దెబ్బతినే లా చేసిన అనుచిత వ్యాఖ్యలు కు యూత్ ప్రెసిడెంట్ ఇల్లాపు వెంకట్ జగన్ మాట్లాడుతూ గత ప్రభుత్వాలు పాలన ఒక ఎత్తు అయితే వైసిపి ప్రభుత్వం పాలన ఒక ఎత్తు అనడానికి వాలంటీర్ వ్యవస్థ ఒక నిజరూపం అని,గత ప్రభుత్వాలు లో నిరు పేదలకు ఒక పథకం దక్కాలంటే దళారీ వ్యవస్థ కి లంచం ఇస్తే పనులు జరిగేవి ఒక్కోసారి లంచం ఇచ్చినా అధికారులు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితి అయినా పనులు జరిగేవి కావు అలాంటి పాలన ను రూపు మాపి వాలంటీర్ వ్యవస్థ ని పెట్టి అర్హత ఉన్న ప్రతీ గడప గడపకు వెళ్ళి వారికి నేరుగా సేవలు అందిస్తున్న సారథులు వాలంటీర్లు కరోనా సమయం లో తల్లి బిడ్డను భర్త భార్యను చూసే పరిస్థితి లేదు అలాంటిది తమ ప్రాణాలు కు తెగించి వారికి సేవలు అందించారు అలాంటి పవన్ కళ్యాణ్ నీవు ఆరు నెలలకు ఒకసారి బయటకు వచ్చి మైకు ముందు అరుపులు కేకలు వేసి నాలుగు కుప్ప గెంతులు గెంతి మరి కనపడకుండా పోయి అసలు మైకు ముందు కు ఎందుకు వస్తాడో తెలియని ఏమి మాట్లాడుతాడో తెలియని ప్రజలకు ఏమి చేస్తాడో చెప్పని తన పార్టీ కి ఒక విధి విధానం అనేదే లేదు ప్రజలు మద్యకు రాని వారి కష్టాలు తెలియని ఎక్కడో ఇంట్లో ఉండే పవన్ కళ్యాణ్ కి నిరంతరం ప్రజలు మద్య కి వెళ్ళి సేవలు అందించే వాలంటీర్లు అందించే సేవలు కోసం ఎలా తెలుస్తుంది డిల్లీ కి వెళితే డిల్లీ పెద్దలను కలవడానికి 3 రోజులు వరుకూ అపాయింట్మెంట్ దొరకని పవన్ కళ్యాణ్ కి డిల్లీ నిఘా వర్గాలు వాలంటీర్లు వింతంతువులు మరియు మహిళలు డేటా ను అసాంఘిక శక్తుల చేతులకి అందిస్తున్నారని అనడం చాలా అస్యాస్పద విషయం

**వైసిపి ప్రభుత్వం పెట్టిన వాలంటీ వ్యవస్థ**

యావత్తు దేశ ప్రధాన తో కలుపుకుని భారతదేశం మొత్తం కొనియాడుతుంటేలి లివైసిపి ప్రభుత్వ సుభిక్షమైన పాలన పై అక్కసు తో ఇలా పిచ్చి ప్రేలాపనలు చేయడం తగదనిలి లివాలంటీర్లు మనోభావాలు దెబ్బతినే విధంగా ఏవైతే అనుచిత వ్యాఖ్యలు చేసారో వాటిని వెనక్కు తీసుకుని వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలని లేని యెడల వాలంటీర్లు అంతా నిరసనల తో నీకు బుద్ధి చెబుతారని ఆంధ్రా ప్రజలు నీ మాట తీరును నీ నిలకడ లేని బుద్ధి ని రోజూ చూస్తున్నారని నీకు ప్రజలే సరైన బుద్ధి చెబుతారని మాట్లాడారు.

## అన్నా క్యాంటీన్ వద్ద కేకు కోసి సంబరాలు చేసుకున్న తెదేపా శ్రేణులు



నందిగామ జులై 11 ప్రజా పాలన ప్రతినిధి: పట్టణం లో గాంధీ సెంటర్ అన్న క్యాంటీన్ నందు నేటికీ అన్న క్యాంటీన్ ప్రారంభమై సంవత్సర కాలం పూర్తి చే సు కున్న సందర్భంగా మాజీ శాసనసభ్యులు తంగి రాల సౌమ్య తెదేపా నేతలతో కలిసి కేకును కట్ చేసి వా ర్షికోత్సవ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూనలుగురికి మేలు చేస్తే వస్తుంది పుణ్యం. ప్రతి పేదవాని ఆకలి మంటలను తీరుస్తుంది అన్న క్యాంటీన్ అన్నం అన్నారుకూటికోసం కోటి వి ద్యలు. ధనికుడైన, పేదవాడైనా కష్టం చేసేది ఆ జా నెడు పొట్ట కోసమేనన్నారుపొరుగు గ్రామాల నుంచి నిత్యం ఏదో ఒక పని మీద వచ్చే సామాన్య, పేద ప్రజ లకు నందిగామ గాంధీ సెంటర్ నందు అడగకుండానే అన్నం పెట్టే అన్న క్యాంటీన్ ఉండటం గొప్ప వరం.అ న్నా క్యాంటీన్ దిగ్విజయవంతంగా సంవత్సరకాలం పూర్తి చేసుకోవడానికి సహకరించిన దాతలకు,సేవ కులకు, నిర్వాహకులకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలు గుదేశం పార్టీ అభిమానులు కార్యకర్తలు ప్రజలు తది తరులు పాల్గొన్నారు

## ఉమ్మడి గుంటూరు జిల్లాలో సీఎం జగన్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం,చర్యకు ప్రతి చర్య ఉంటది: గాదె




సత్తెనపల్లి పజాపాలన : ఈ రోజున ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో నిన్నటి నుండి పవన్ కళ్యాణ్ గారు మాట్లాడిన మాటలు వక్రీకరిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పవన్ కళ్యాణ్ గారి మీద చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు మరియు రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ గారి దిష్టిబొమ్మలు తగలబెట్టడం అనే విషయాన్ని ఖండిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా గాదె వెంకటేశ్వరరావు గారు మాట్లాడుతూ:వైసిపి ప్రభుత్వం లో ఉన్న పెద్దలు, మంత్రులు రాజ్యాంగ వ్యవస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి వాటి స్థానంలో వారి కార్యకర్తలను వాలంటీర్లు గా నియమించుకొని అనేక అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని తెలియజేశారు. పవన్ కళ్యాణ్ గారు వాలంటరీ వ్యవస్థలో జరుగుతున్న లోపాలను తెలియజేస్తే లోపాలను సరి చేసుకోకపోగా ఆ మాటలు వక్రీకరించి రాష్ట్ర ప్రభుత్వమే వాలంటీర్లను రెచ్చగొట్టి బెదిరించి పోలీసులు అడ్డం పెట్టుకొని రాష్ట్రవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ గారి దిష్టిబొమ్మలు తగలబెట్టడం అనేది నీతిమాలిన చర్యగా, వైసిపి చేతకానితనానికి నిదర్శనంగా పరిగణిస్తున్నామని తెలియజేశారు. అలాగే వాలంటరీ వ్యవస్థ అనేది ఖచ్చితంగా రాజ్యాంగానికి విరుద్ధమైన వ్యవస్థ అని, ఈ వ్యవస్థ ద్వారా అనేక అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని అనే మాటకు జనసేన పార్టీ కట్టుబడి ఉందని ఈ పాయింట్ మీద ఎవరు డిబేట్ కి వచ్చినా సిద్ధమని తెలియజేశారు. అలాగే రాజ్యాంగబద్ధమైన స్థానంలో లేని వ్యక్తుల ద్వారా వైఎస్ఆర్సిపి పార్టీ ప్రజల వ్యక్తిగత డేటా దొంగతనం చేస్తున్న అనే మాట ముమ్మాటికి వాస్తవమని తెలియజేశారు. ప్రతి 50 ఇళ్ళకి ఒక వాలంటీర్ని పెట్టి పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారని తెలియజేశారు. అలాగే సేకరించిన డేటా వైసిపి నాయకుల ద్వారా అసాంఘిక కార్యక్రమాలు చేసే వ్యక్తుల చేతులకు వెళు తుందని ఎద్దేవా చేశారు.ప్రభుత్వాన్ని నడిపే రాజనీతి లేక వాలంటీర్ వ్యవస్థ అనే రాజ్యాంగేతర వ్యవస్థను తయారు చేసుకుని ముఖ్యమంత్రి ప్రభుత్వాన్ని నడుపుతున్నట్టు నాటకాలు ఆడుతున్నారు అని తెలియజేశారు.వాలంటరీ వ్యవస్థను అడ్డం పెట్టుకొని వైసిపి చేస్తున్న ఆకృత్యాలను చూసి జనసేన పార్టీ బయపడదని పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నాయబ్ కమాల్, నగర అధ్యక్షులు నేరేళ్ల సురేష్, జిల్లా %ి% నగర నాయకులు వీర మహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు..

## కార్పొరేట్ కు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు:ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట జూలై 11 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో మూడు కోట్ల రూపాయలతో నూతన భవనా ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడుదల రజిని ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో భాగంగానూతనంగా నిర్మించిన భవనం నందు ఓపి బ్లాక్ మరియు ఓటీ బ్లాక్ వార్డులు,30 నుండి 50 పడకల ఆసుపత్రిగా ప్రారంభం,తొర్రగుంట పాలెం నందు 90 లక్షల రూపాయ లతో పట్టణ ఆరోగ్య కేంద్రం, బలుసుపాడు రోడ్డు జగ నన్న లేఔట్ నందు మరొక 90 లక్షల రూపాయలతో పట్టణ ఆరోగ్య కేంద్రలను ప్రారంభించారు. ఈ సంద ర్భంగా విడుదల రజిని మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో స్థానిక ఎమ్మెల్యే ఉద యభాను కృషితో 3 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రిని వివిధ విభాగాలను ఏర్పాటు చేయడం, ఆసుపత్రి స్థాయిని 30 పడకల నుండి 50 పడగలకు పెంచడం,అదనపు భవనం నిర్మించడం,2 నుండి 1 1 మందివైద్యులుపెంచడంఅభినందనీయమన్నారు.జగ్గయ్యపేట ప్రాంత అభివృద్ధికి ఉదయభాను చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకం అన్నారు.ఈ సందర్భంగా ఉద యభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సహకారంతో పట్టణంలో ఉన్న 16 వేల కుటుం బాలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలనే సదుద్దేశం తో మూడు కోట్ల రూపాయల నాబార్డు నిధులతో ప్ర భుత్వ హాస్పిటల్ ను పూర్తిగా రూపురేఖలు మార్చేశా మన్నారు. పై .రాబోయే నాలుగు మాసాలలో టిడ్కో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి ప్రజలకి అందిస్తామ న్నారు,అనంతరం ఇద్దరు డాక్టర్లను మరియు బ్లడ్ బ్యాంకు చేయవలసిందిగా మంత్రి రజిని గారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, నియోజకవర్గ పార్టీ యువ నాయ కులు సామినేని వెంకటకృష్ణ ప్రసాద్ బాబు,కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ చై ర్మన్ రంగాపురం రాఘవేంద్ర,వైస్ చైర్మన్లు తుమ్మల ప్ర భాకర్,కమిషనర్ సరళమ్మ, సూపరిటెండెంట్ హరీష్ వైఎ స్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యనాయకులు,కార్యకర్తలు ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు జగనన్న సురక్షకు విశేషస్పందన: మున్సిపల్ కమిషనర్



గుడివాడ : రాష్ట్రంలోని పేద బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నాయకత్వంలోని వైసీపీ ప్రభుత్వ పాలన సాగుతుందని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక 24వ వార్డులోని సచివాలయా పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వైసిపి నాయకులు ముళ్ళపూడి శ్రీనివాసచక్రవర్తితో కలసి మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పలు దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రజలు ఎవరి దగ్గరికి వెళ్లి అడగాల్సిన అవసరం లేకుండానే, ప్రభుత్వ సేవలు అందించేలా ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. అనతరం 11 రకాల ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్లు వార్డు నాయకులు వీరిశెట్టి నరసింహరావు, వెంపల అప్పారావు, పలు ప్రభుత్వ శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## తెదేపా నేతల సంఘీభావ యాత్ర



మొగల్తూరు, జూలై 11 (ప్రజాపాలన ప్రతినిధి) :వైసీపీ ప్రభుత్వం ఎన్ని ఆటంకాలు సృష్టించినా వెనకడుగు వేయకుండా తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తన యువగళం పాదయాత్రను ప్రజల మద్దతుతో విజయవంతంగా 2 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం విశేషమని ఈ పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన వస్తుందని నారా లోకేష్ ప్రజల భవిష్యత్తుకు గ్యారంటీ ఇవ్వగల నాయకుడిగా ఎదుగుతున్నారని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘనవిజయం సాధించి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం తథ్యమని నరసాపురం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర రెండువేల కిలోమీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు సంఘీభావంగా మంగళవారం నరసాపురం నియోజకవర్గంలోని మొగల్తూరులో పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సుమారు మూడు కిలోమీటర్ల మేర పాదయాత్ర నిర్వహించారు. తెదేపా మొగల్తూరు మండల అధ్యక్షుడు గుబ్బల నాగరాజు కార్యాలయం నుండి పంచాయతీ కార్యాలయం, నెంబర్ వన్ స్కూలు మీదుగా మొగల్తూరు సెంటరు వరకు ఈ సంఘీభావ పాదయాత్ర కొనసాగింది. ఈ పాదయాత్రలో పశ్చిమగోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు డాక్టర్ శిరిగినీడి రాజలక్ష్మి, పార్టీ మొగల్తూరు, నరసాపురం మండలాల అధ్యక్షులు గుబ్బల నాగరాజు, వాతాడి ఉమామహేశ్వరరావు, నియోజకవర్గ తెదేపా నాయకులు, మహిళా నేతలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమాజహితానికి ఫాస్టర్లు సహకారం అందించాలి



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :సమాజంలో సామాజిక రుగ్మతలు రూపుమాపేందుకు ఫాస్టర్ ఫెలోషిప్ సహకారం ఎంతైనా అవసరం ఉందని జగ్గంపేట ఉప సర్పంచ్ బండారు రాజా పిలుపు ఇచ్చారు. మంగళవారం జగ్గంపేట లో ఫాస్టర్ ఫెలోషిప్ ఐక్య సమావేశం జాన్ వెస్లీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఉప సర్పంచ్ బండారు రాజా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనను పాస్టర్లు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బండారు రాజా మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్కరిలో దైవ చింతన అలవర్చుకోవాలన్నారు. దైవ చింతన లేని వ్యక్తి దానవుడితో సమానమని అందుచేతనే సత్పురుషులుతో సాన్నిహిత్యం కొనసాగించాలన్నారు. ఎవరి మతానుసారం వారు భగవంతుని ఆరాదించాలని అప్పుడే మనిషిలో అవివేకం నశించి జ్ఞానం పెంపొందుతుందన్నారు. దైవ చింతన ద్వారానే ప్రజల్లో గూడుకట్టుకున్న సామాజిక పరమైన రుగ్మతలు తొలగుతాయన్నారు. ఈ విషయంలో పాస్టర్లు దైవారాధన తోపాటు దైవజనులను చైతన్య వంతులను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జాన్ వెస్లీ తోపాటు మండల పాస్టర్లు సంఘం నాయకులు, దైవ జనులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష క్యాంపులో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్





నందిగామ జులై 11 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్ర ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కా ర్యక్రమంలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మంచి చేశా మన్న నమ్మకం ఉ ంటేనే. మా పరిపాలనలో మీకు మంచి జరిగితేనే ఓటెయ్యండన్నారు నందిగామను అభివృద్ధి చేసిన ఘనత వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీదే.. చూసి ఓర్వలేక. ఉనికి కాపాడుకోవడానికే తెలుగుదే శం పార్టీ విమర్శలు చేస్తుందన్నారునిత్యం అబద్ధాలు చెబుతూనోటికి వచ్చినట్లు మాట్లాడుతూ నిందలు వే యడమే పనిగా తెలుగుదేశం పార్టీ నేతలు వ్యవహరి స్తున్నారు తెలుగుదేశం పార్టీ చేపట్టిన బస్సు యాత్ర తుస్సుమందని ఎద్దేవా చేశారుజన్మభూమి కమిటీల మాదిరిగా లంచాలు, దోపిడీలు లేకుండా.. నేరుగా మీ బ్యాంకు ఖాతాల్లోనే పథకాల డబ్బులు జమ చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని ప్రజలంతా అండగా ఉండి ఆశీర్వ దించాలని కోరారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతి నిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## గడపగడపకు -మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు



వీరులపాడు జూలై 11 ప్రజాపాలన ప్రతినిధి: మండ లపరిధిలోని కొణతాలపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవా రంశాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందజేస్తున్న సం క్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలను అడి గి తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అ ధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన ప్రతి మాట ను నిలబెట్టుకుంటూ ప్రజా సంక్షేమ పాలన సాగిస్తు న్నారని తెలిపారు. ప్రజలకు మంచి చేయాలని సమ న్నత లక్ష్యంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జ గన్ మోహన్ రెడ్డి కి ప్రజలందరూ అండగా ఉండి ఆ శీర్వదించాలని కోరారు. సంజీవ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్ నూతన ఒరవడి సృష్టించారని చెప్పారు. ప్రజలకు మంచి చేసేందుకు సీఎం జగన్ అ న్ని విధాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు ఈ కార్య క్రమంలో ఎంపీపీ కోటేరు లక్ష్మీ ముత్తారెడ్డి, జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ష హనాజ్ బేగం, , వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

## స్పందన కార్యక్రమంలో జర్నలిస్టులపై స్పందన కరువు



పల్నాడు జిల్లా. నరసరావుపేట. జూలై 11 (ప్రజాపాలన ప్రతినిధి) :పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమంలో వందల సంఖ్యలో అర్జీ దారులు వచ్చి వారి సమస్యలను పై వినతి పత్రాలు పలనాడు జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీకి అందజేస్తున్నారు, వాటన్నిటిని సేకరించి ప్రజలకు అటు ప్రభుత్వానికి అందించే జర్నలిస్టులకు మాత్రం స్పందన కార్యక్రమంలో వారిపై స్పందన కరువైంది కారణం జిల్లా కార్యాలయాలలో మీడియా వారికంటూ ఒక ప్రత్యేక స్థలం కేటాయించకపోవడం, పొరపాటున వర్షం వస్తే తడుస్తూనే చెట్ల కింద ఉండి బాధితుల నుండి వివరాలు సేకరించు కోవలసిన దుస్థితి ఏర్పడింది, డి పి ఆర్ ఓ కార్యాలయ సిబ్బంది కూడా జర్నలిస్టుల సౌకర్యాలపై స్పందించకపోవడం పట్ల పలువురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, నూతనంగా ఏర్పడ్డ జిల్లాకి కలెక్టర్ ఎస్పీ తదితర జిల్లా అధికారులు ప్రజల సమస్యల పట్ల తక్షణమే స్పందించి వారికి సేవలందిస్తున్నారు ఈ విషయాలను అటు ప్రజలకు గాని ఇటు ప్రజా ప్రతినిధులకు గాని చేరవేయవలసిన బాధ్యతను తమపై మోపుకున్న జర్నలిస్టులు ఈ కార్యాలయాల్లో పడరాని పాట్లు పడుతున్నారు కనీస వసతులైన మంచినీరు కూర్చోవడానికి కుర్చీలు వంటి సదుపాయాలు లేక నానా ఇబ్బందులకు గురవుతున్నారు ఇప్పటికైనా కలెక్టర్ సంబంధిత అధికారులు స్పందించి ఫోర్త్ ఎస్టేట్ గా పిలవబడే పత్రికా రంగంలోని పత్రికా సిబ్బందికి కనీస సౌకర్యాలు కల్పించాలని పాత్రికేయులు కోరుతున్నారు

# భీమిలిలో జియో-హెరిటేజ్ సైట్ ఎర్రమట్టి దిబ్బలు కోసం భూసేకరణ ప్రక్రియను నిలిపివేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతిపత్రం





భీమిలి ప్రజాపాలన ప్రతినిధి జూలై 11: భీమిలిలో పురాతన మరియు భౌగోళికంగా అరుదైన ఎర్రమట్టి మట్టిదిబ్బ ప్రతిపాదిత భూసేకరణ గురించి భీమునిపట్నం పౌరుడిగా ఈ అపారమైన చారిత్రక, సాంస్కృతిక మరియు భౌగోళిక ప్రాముఖ్యతను కలిగి ఉంది మరియు భూసేకరణ ప్రక్రియను తక్షణవే జోక్యం చేసుకుని నిలిపివేయాలని, డిమాండ్ చేశారుభీమిలిలోని ఎర్రమట్టి దిబ్బ మా వారసత్వపు అమూల్యమైన రత్నం. ఇది మన ప్రాంతం యొక్క గొప్ప చరిత్రకు నిదర్శనంగా నిలుస్తుంది మరియు ఈ ప్రాంతం లోని భౌగోళిక నిర్మాణాలపై మన అవగాహనను రూపొందించడంలో కీలక పాత్ర పోషించింది. ఈ ప్రత్యేకమైన భౌగోళిక నిర్మాణం ఈ రంగంలోని నిపుణులచే అధ్యయనం చేయబడింది మరియు ప్రశంసిం చబడింది మరియు భవిష్యత్ పరిశోధన మరియు విద్యా ప్రయోజనాల కోసం దీని సంరక్షణ చాలా కీలకం అని ఇంకా, పురాతన ఎర్రటి మట్టి దిబ్బ స్థానిక సమాజానికి లోతైన సాంస్కృతిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. తరతరాలుగా స్ఫూర్తిగానూ, అభిమానంతోనూ ఉంటూ భీమిలి ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం పొందింది. దీని చారిత్రక మరియు సాంస్కృతిక విలువను తక్కువగా అంచనా వేయలేము మరియు ఈ సైట్ యొక్క ఏదైనా విధ్వంసం లేదా మార్పు భీమిలికి కోలుకోలేని నష్టం ఎర్రమట్టి దిబ్బను సంరక్షించడం మా సాంస్కృతిక మరియు భౌగోళిక వారసత్వాన్ని కాపాడుకోవడమే కాకుండా ఈ ప్రాంతంలో స్థిరమైన పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి కూడా అవసరం. ప్రపంచం నలుమూలల నుండి పర్యాటకులు విశాఖపట్నం దాని ప్రత్యేకమైన సహజ మరియు సాంస్కృతిక ఆకర్షణలను చూసేందుకు సందర్శిస్తారు. ఈ జియో-హెరిటేజ్ సైట్‌ను పరిరక్షించడం ద్వారా, బాధ్యతాయుతమైన పర్యాటకం ద్వారా మన స్థానిక ఆర్థిక వ్యవస్థను ఏకకాలంలో పెంపొందించుకునేందుకు మన వారసత్వాన్ని కాపాడుకోవడంలో మన నిబద్ధతను ప్రదర్శించవచ్చు మరియు పర్యాటకు మరుగుదొడ్ల సదుపాయము త్రాగునీరు సదుపాయం కల్పించాలని కోరారు. జియో హెరిటేజ్ సైట్ కోసం భూసేకరణ ప్రక్రియను నిలిపివేయడానికి దానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని . ఈ అమూల్యమైన వారసత్వం యొక్క పరిరక్షణను నిర్ధారించడానికి ప్రాంతాన్ని రక్షిత ప్రదేశంగా పేర్కొనడం లేదా పరిరక్షణ జోన్‌ను సృష్టించడం వంటి ప్రత్యామ్నాయ పరిష్కారాలను అన్వేషించాలని సూచించడం జరిగిందిమా వారసత్వాన్ని భీమిలిలోని ఎర్రమట్టి దిబ్బను పరిరక్షించడంలో మా సాంస్కృతిక మరియు భౌగోళిక వారసత్వాన్ని పరిరక్షించాలని భూసేకరణ ప్రక్రియను నిలిపివేసి, మా సంఘం మరియు రాబోయే తరాల ప్రయోజనాల కోసం ఈ విలువైన జియో-హెరిటేజ్ సైట్‌ను పరిరక్షించాలని కోరాడం జరిగింది దీనికి కలెక్టర్ గారు స్పందించి భూ సేకరణ ఆపివేశామని త్వరలో పర్యటకంగా అభివృద్ధి చెందడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు, ఈ యొక్క కార్యక్రమంలో భీమిలి ఇన్చార్జ్ నిమ్మకాయల భాస్కర్, రాష్ట్ర ఉమెన్ కన్వీనర్ డాక్టర్ శీతల్ మదన్ , వైజాగ్ కో కన్వీనర్ ప్రజ్ఞాన్ , మహమ్మద్ అహ్మద్, డేవిడ్, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నంద్యాల నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ కి వాలంటీర్ల నిరసన సెగ..



నంద్యాల ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో వాలంటీర్ వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహం పెల్లుబీకింది. పవన్ కల్యాణ్ వివాదాస్పద వ్యాఖ్యలపై వాలంటీర్లు, ప్రజాప్రతినిధులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఒంటరి మహిళలు, వితంతువుల వివరాలు సేకరించి సంఘ విద్రోహ శక్తులకు వాలంటీర్లు సమాచారం ఇస్తున్నారన్న పవన్ ఆరోపణలపై నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ మేరకు నంద్యాల లో వాలంటీర్లు నిరసన ర్యాలీ నిర్వహించారు. తమపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. పేదల కోసం నిస్వార్థంగా సేవ చేస్తున్న వాలంటీర్ల సేవలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఈ వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని ఆగ్రహిస్తూ.. తక్షణమే తమకు పవన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు!

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి: ఈ రోజు రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ (ఆర్ పి ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో ఆదోని ఆర్ట్స్ కళాశాలలో డివిజన్ నాయకుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమం ఉద్దేశించి ఆర్.పి.ఎస్.ఎఫ్ డివిజన్ అధ్యక్షుడు ప్రదీప్, కార్యదర్శి వంశీ మాట్లాడుతు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపేసి,అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ప్రభుత్వం పుస్తకాలు ఇవ్వకపోవడం ఇలా నిర్వీర్య దిశగా ప్రభుత్వం కుట్ర చేస్తుందని అన్నారు.జూనియర్ కళాశాల విద్యార్థులకు కనీస వసతులు అందించకపోవడం వలన కుటుంబ ఆర్థిక ఇబ్బందులు,డ్రాప్ అవుట్లు పెరిగి పోవడం,హాజరు శాతం తగ్గడం,అర్థ ఆకలితో పస్తులుండటం ఇలాంటి సమస్యలతో పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలాగా మారింది అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వ విద్యా అధికారులు స్పందించి మధ్యాహ్న భోజన పథకం జీ. ఓ నం. 215 అమలు చేసి విద్యార్థులను ఆదుకోవాలి అలాగే కుటుంబ ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వమే పాఠ్య పుస్తకాలు అందించాలి లేని యెడల రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్(ఆర్ పి ఎస్ ఎఫ్) ఆధ్వర్యంలో వరుస కార్యక్రమాల నిర్వహిస్తామని డిమాండు చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు హరికృష్ణ,లక్ష్మీకాంత్,బంగారయ్యా, రాజారెడ్డి, దేవేంద్ర,వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా పూర్తి స్థాయిలో సంక్షేమ ఫలాలు: జ్యోతుల చంటిబాబు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామంలో సర్పంచ్ అడబాల రామాంజనేయులు ఆధ్వర్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించే లక్ష్యంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని సర్పంచ్ అడబాల రామాంజనేయులు అన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గండేపల్లి మండలం ఉప్పలపాడు గ్రామం లో ఏర్పాటు చేసిన సమావేశానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టే సంక్షేమ ఫలాలు పూర్తిస్థాయిలో అర్హులకందాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అర్హులైన లబ్ధిదారులందరూ సద్వినియోగపరుచుకోవాలన్నారు. సంక్షేమ ఫలాలు నేరుగా లబ్దిదారులకు అందే విధంగా చర్యలు తీసుకున్న ఘనత జగన్ మోహన్ రెడ్డి కి దక్కుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాంకేతిక పరిజ్ఞానం లోపంతో అర్హులైన లబ్ధిదారులకు పథకాలు ఏమన్నా అందకపోతే, దరఖాస్తు చేసుకునేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రూపొందించి రోజుకో గ్రామంలో అర్జీలు సేకరించి తక్షణమే పరిష్కారం దిశగా చర్యలు తీసుకుని స్థానిక నాయకులతో పాటు మండల స్థాయి అధికారులు అందరూ అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమం రూపొందించిన ఘనత కూడా సీఎం కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అడబాల రామాంజనేయులు, ఎంపీపీ చలగళ్ల దొరబాబు మార్కెట్ చైర్మన్ జనపరెడ్డి బాబు కిర్లంపూడి ఎంపీపీ తోట రవి గండేపల్లి మండలం జెసిఎస్ కన్వీనర్ మధు కుమార్, ఎంపీడీవో , సెక్రెటరీ పి. నాగమణి , దళిత ఐక్య సమైక్య పార్టీ జిల్లా అధ్యక్షులు సాదే నరేంద్ర, సచివాలయం కన్వీనర్ పోతిరెడ్డి గంగ, చాట్ల బాలాజీ, అడబాల రాంబాబు, బూత్ కన్వీనర్ కర్నాకుల రాంబాబు, ఎంపీటీసీ పిల్లి గన్నమ్మ వైఎస్ఆర్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు వాలంటరీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

## గుర్తు తెలియని వృద్ధుడిని కుటుంబ సభ్యులకు అప్పగించిన జనసేన ఆర్‌కె



గుడివాడ : గుర్తు తెలియని వృద్ధుడిని కుటుంబ సభ్యులు చెంతకి చేర్చిన జనసేన నాయకుడు డాక్టర్ మాచర్ల రామకృష్ణ (ఆర్ కె)ను పలువురు అభినందించారు. మంగళవారం స్థానిక ఫ్లైవర్ బ్రిడ్జి మీద గుర్తు తెలియని వృద్ధుడు మార్గమధ్యంలో అటు ఇటు తిరగడంతో పట్టణంలోని పలువురు జనసేన అర్‌కె దృష్టికి తీసుకురావడంతో స్పందిచిన ఆర్‌కె వృద్ధుడికి ఆహారం అందజేసి వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకి అప్పగించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు ఆర్‌కె మాట్లాడుతూ దయచేసి తల్లిదండ్రులను ఒంటరిగా రోడ్లమీద పంపించడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నరన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, చరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు,

## ఇద్దరు మానసిక రోగులను మెరుగైన వైద్యం కోసం వై జాగ్ ప్రభుత్వ వైద్యశాలలో జాయిన్ చేపించిన సిఐ హనీష్



నందిగామ జూలై 11 ప్రజా పాలన ప్రతినిధి పట్టణం లోని ఎన్నో ఏళ్ళుగా మానసిక పరిస్థితి సరిగా లేనటు వంటి డివిఆర్ కాలనీకి చెందిన ఇద్దరు మానసిక రోగు లను స్థానిక సీఐ హనీష్ మంగళవారం మెరుగైన వై ద్య చికిత్సలు అందించేందుకు గాను విశాఖపట్నం మానసిక వైద్యశాలకు ఆయన చొరవతో పంపించారు వివరాల్లోకి వెళ్ళనట్లయితే పరిధిలోని డి.వి.ఆర్ కాల నీ కి చెందిన ఇద్దరు యువకులు నాగేళ్ళ కృష్ణా నాగే ళ్ళ వినోద్ అను వారి మానసిక పరిస్థితి సరిగా లేనం దున చాలా కాలం నుండి ప్రజలను మహిళలను ఇ బ్బందులకు గురిచేస్తున్నారు. వీరివలన చుట్టుపక్కల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని గుర్తించిన నందిగా మ పోలీస్ వారు వారికి మెరుగైన మానసిక వైద్యం అందించాలన్న సదుద్దేశంతో నందిగామ అడిషనల్ జ్యూడిష్యిల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ షేక్ రియాజ్ వద్ద నుండి ఆదేశాలు తీసుకుని పంపించారు పట్టణంలో ప్రజలను ఇబ్బందుల కు గురిచేసిన ఈ మానసిక రో గులను మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ మానసిక వైద్యశాలలో జాయిన్ చేపించడం పట్ల పట్టణ ప్రజ లు సిఐ హనీష్ కు ఎస్ఐ పండు దొర కు పోలీస్ సి బ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

## టిడిపిని వీడి వైసీపీలోకి పలువురి చేరిక



జగ్గయ్యపేట జూలై 11 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం లో జరిగిన పలు అభివృద్ధి ప్రారంభ కార్యక్రమంలో భాగంగా 28వ వార్డుకు చెందిన షేక్ జాఫర్ ప్రతిపక్ష టీడీపీని వీడి అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సమక్షంలో పా ర్టీలోకి చేరడం జరిగింది. అనంతరం ప్రభుత్వవిప్ సా మినేని ఉదయభాను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారుఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ అణగారిన వర్గాలకు పెద్ద పీట వేస్తూ వారి అ భ్యున్నతికి తాము ఎంతగానో కృషి చేస్తున్నామని చె ప్పారు. పేదరిక నిర్మూలనే ధ్యేయంగా సంక్షేమ పథ కాలుఅమలుచేస్తున్నామనివెల్లడించారు.ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదర్శవంతమైన పాలనను మె చ్చి ఇతర రాజకీయ పార్టీల నుంచి నాయకులు, కా ర్యకర్తలు వైసీపీలో చేరుతున్నారని వెల్లడించారు. ని యోజకవర్గంలో ఇతర పార్టీల నుంచి పెద్ద ఎత్తున వై సీపీలో చేరుతున్నారని పేర్కొన్నారు.



## "గేమ్ ఛేంజర్" డైరెక్టర్ రూమర్స్ పై క్లారిటీ.!




గ్లోబల్ మెగాపవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా బాలీవుడ్ యంగ్ హీరోయిన్ కియార అద్వానీ హీరోయిన్ గా సెన్సేషనల్ దర్శకుడు శంకర్ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రం "గేమ్ ఛేంజర్" కోసం అందరికీ తెలిసిందే. మరి మంచి అంచనాలు ఉన్న ఈ సినిమా కొత్త షెడ్యూల్ అయితే ఈవారం నుంచి స్టార్ట్ కానుండగా లేటెస్ట్ గా అయితే పలు ఇంట్రెస్టింగ్ రూమర్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. మామూలుగా ఈ సినిమాకి ప్రతి అంశాన్ని శంకర్ దగ్గరుండి చూసుకుంటారు అని తెలిసిందే. అయితే లేటెస్ట్ గా యంగ్ దర్శకుడు శైలేష్ కొలను యాడ్ అయ్యి పలు సన్నివేశాలు తెరకెక్కించాడు అని టాక్ వైరల్ గా మారింది. శంకర్ సినిమాని వేరే వాళ్ళు దర్శకత్వం వహించడం ఏంటి అనేది వైరల్ గా అయ్యింది. అయితే దీనిపై క్లారిటీ తెలుస్తోంది. శైలేష్ గేమ్ ఛేంజర్ కి సంబంధించిన కొన్ని చిన్న చిన్న ప్యాచ్ వర్క్ మాత్రమే చూస్కున్నాడట. నటుడు రఘుబాబు తదితర కొందరు కారెక్టర్ ఆర్టిస్ట్ లపై సన్నివేశాలు మాత్రమే చేసాడు. అని అంతే తప్ప సినిమాలో హీరోపై కానీ ఏ ప్రముఖ సీక్వెన్స్ లను అయితే తాను డైరెక్ట్ చెయ్యలేదు అని తెలుస్తోంది.

## 7 మిలియన్స్ తో "బ్రో" ఫస్ట్ సింగిల్!

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో, డైరెక్టర్ సముద్ర ఖని దర్శకత్వం లో తెరకెక్కిన చిత్రం బ్రో. జులై 28, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కాబోతున్న ఈ ఫాంటసీ కామెడీ ఎంటర్టైనర్ పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రం నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వస్తోంది. రిలీజైన ఫస్ట్ సింగిల్ మై డియర్ మార్కండేయ కి సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ఈ సాంగ్ కు ఇప్పటి వరకూ 7 మిలియన్స్ కి పైగా వ్యూస్ వచ్చాయి. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాలో ప్రియా ప్రకాష్ వారియర్ కీలక పాత్రలో నటిస్తుంది. పవన్, సాయి ధరమ్ తేజ్ సాంగ్ లో బాలీవుడ్ బ్యూటీ ఊర్వశీ రౌతేల స్టెప్పులు వేయడం జరిగింది. జీ స్టూడియోస్ తో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై నిర్మిస్తున్న ఈ చిత్రం కోసం ప్రేక్షకులు, అభిమానులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు.




## రాజమౌళి సినిమాను మించి 'సలార్'...!



టాలీవుడ్ జక్కన్న రాజమౌళి బాహుబలి రెండు భాగాలు.. ఆర్ఆర్ఆర్ సినిమా లతో బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డుల ను నెలకొల్పిన విషయం తెల్సిందే. ముఖ్యంగా బాహుబలి 2 టాప్ చిత్రంగా ఇప్పటికి ఉంది. ఆ చిత్రం కలెక్షన్స్ ను బీట్ చేయడం హిందీ సినిమాల చేతనవ్వడం లేదు.. అలాగే సౌత్ సినిమాల కు కూడా సాధ్యం అవ్వడం లేదు. కనీసం ఆర్ఆర్ఆర్ కి కూడా బాహుబలి 2 రికార్డ్ ని బ్రేక్ చేయడం సాధ్యం కాలేదు. ఆర్ఆర్ఆర్ సినిమా వెయ్యి కోట్ల కు పైగా వసూళ్లు చేసింది. బాహుబలి సినిమా వసూళ్ల నేపథ్యం లో ఆర్ఆర్ఆర్ సినిమా భారీగా ప్రీ రిలీజ్ బిజినెస్ చేసింది. ఇప్పుడు ఆ మొత్తం ను క్రాస్ చేసి మరీ సలార్ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ చేయబోతుంది అనే వార్తలు మీడియా సర్కిల్స్ లో మరియు ఇండస్ట్రీ వర్గాల్లో వినిపిస్తున్నాయి. సలార్ చిత్ర దర్శకుడు ప్రశాంత్ నీల్ గత చిత్రం కేజీఎఫ్ 2 వెయ్యి కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇక ప్రభాస్ పాన్ ఇండియా స్టార్ అనే విషయం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. వీరిద్దరి కాంబో లో రాబోతున్న సలార్ సినిమా కచ్చితంగా వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు నమోదు చేస్తుందనే నమ్మకం అందరి లో వ్యక్తం అవుతోంది. సలార్ మొదటి భాగం పై ఉన్న అంచనాల నేపథ్యం లో నిర్మాతలు భారీ మొత్తాలకు సినిమా థియేట్రికల్ రైట్స్ ను అమ్మాలనే ప్రయత్నాలు చేస్తున్నారు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం అన్ని ఏరియాల్లో కూడా ఆర్ఆర్ఆర్ సినిమా కంటే కొంత మొత్తం ఎక్కువకే నిర్మాతలు అమ్మాలని నిర్ణయించుకున్నారట. ప్రభాస్ గత చిత్రాల ఫలితాలతో సంబంధం లేకుండా సలార్ సినిమా ప్రీ రిలీజ్ బిజినెస్ ఆకాశాన్ని అంటుతుందని బయ్యర్లు మాట్లాడుకుంటున్నారు. ప్రశాంత్ నీల్ పై ఉన్న నమ్మకంతో సలార్ ని భారీ మొత్తానికి కొనుగోలు చేసేందుకు సిద్ధం అన్నట్లుగా ఉన్నారు. ప్రీ రిలీజ్ బిజినెస్ లో ఆర్ఆర్ఆర్ ను క్రాస్ చేయబోతున్న సలార్.. రిలీజ్ తర్వాత వసూళ్ల విషయం లో కూడా ఆ సినిమాను క్రాస్ చేస్తుందా అనేది చూడాలి.

## ఓంకార్ అన్నయ్య తమ్ముడికి లైన్ క్లీయర్

ప్రముఖ యాంకర్ కమ్ డైరెక్టర్ ఓంకార్ సోదరుడు అశ్విన్ బాబు మరో సినిమా తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. హీరోగా చాలా కాలం క్రితమే పరిచయం అయిన అశ్విన్ బాబు కమర్షియల్ బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్నాడు. అయినా కూడా అదృష్టం కొద్ది అశ్విన్ కు హీరోగా ఆఫర్లు వస్తూనే ఉన్నాయి. తాజాగా అనీల్ కన్నెగంటి దర్శకత్వంలో అశ్విన్ బాబు హీరోగా 'హిడింభ' అనే సినిమా రూపొందింది. ఇప్పటికే ఈ సినిమా విడుదల కావాల్సి ఉన్నా కూడా కొన్ని కారణాల వల్ల ఆలస్యం అయ్యింది. అంతే కాకుండా ఇటీవల ఈ సినిమా యొక్క సెన్సార్ కార్యక్రమాలకు అధిక హింస ఇబ్బందిగా మారింది. సెన్సార్ బోర్డ్ క్లియరెన్స్ కి నో చెప్పింది. సెన్సార్ రివ్యూ కమిటీ ముందుకు హిడింభ సినిమా వెళ్లింది. అక్కడ సినిమాకు కొన్ని కట్స్.. ఇంకా మ్యూట్ పెట్టి సెన్సార్ క్లియరెన్స్ ఇవ్వడం జరిగింది. దాంతో సినిమాను ఈనెల 20వ తారీకున విడుదల చేయడం కన్ఫర్మ్ అయ్యింది. సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి కాకపోవడంతో నిన్నటి వరకు సినిమా విడుదల వాయిదా పడే అవకాశాలు ఉన్నాయని అంతా భావించారు. సినిమా సెన్సార్ కార్యక్రమాలు పూర్తి అయిన నేపథ్యంలో హిడింభ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల స్పీడ్ పెంచారు. ఏజెంట్ సినిమా నిర్మాత అనిల్ సుంకర ఈ సినిమాను సమర్పించడం తో ఆసక్తి పెరుగుతోంది. ఈ సినిమా కథ చాలా విభిన్నంగా ఉంటుందని.. రెండు టైమ్ లైన్స్ లో సినిమా కథ సాగుతుందని ట్రైలర్ ను చూస్తే అర్థం అవుతుంది. ట్రైలర్ తో సినిమా పై అంచనాలు పెంచడం లో సఫలం అయిన మేకర్స్ విడుదల తర్వాత ఎలాంటి ఫలితాన్ని సాధిస్తారో చూడాలి. హీరోగా అశ్విన్ బాబుకు ఈ సినిమా అత్యంత కీలకం. ఇక ఈ సినిమా లో హీరోయిన్ గా నందితా శ్వేత నటించగా వికాస్ బాడిసా సంగీతాన్ని అందించాడు.




## "గాండీవధారి అర్జున" ప్రీటీజర్ కి డేట్, టైం ఫిక్స్.!

మెగా యంగ్ హీరో వరుణ్ తేజ్ హీరోగా సాక్షి వైద్య హీరోయిన్ గా టాలెంటెడ్ ఫిల్మ్ మేకర్ ప్రవీణ్ సత్తారు తెరకెక్కిస్తున్న సాలిడ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం "గాండీవధారి అర్జున" కోసం తెలిసిందే. మరి మంచి బజ్ ఉన్న ఈ చిత్రం షూటింగ్ అంతా కంప్లీట్ చేసుకొని రిలీజ్ కి సిద్ధంగా ఉండగా ఇక ఈ సినిమా ప్రీ టీజర్ పై అయితే మేకర్స్ ఇప్పుడు అప్డేట్ అందించారు. ఈ సినిమా ప్రీ టీజర్ ని రేపు జూలై 12న ఉదయం 10 గంటల 8 నిమిషాలకి అయితే రిలీజ్ చేస్తున్నట్టుగా వరుణ్ తేజ్ పై ఇంట్రెస్టింగ్ పోస్టర్ తో రివీల్ చేశారు. మరి ఈ సినిమాతో ఓ యాక్షన్ థ్రిల్ రైడ్ ని ప్రామిస్ చేసిన మేకర్స్ ఈ టీజర్ తో మరింత బజ్ ని తీసుకొస్తారేమో చూడాలి. ఇక ఈ చిత్రానికి మిక్కీ జె మేయర్ సంగీతం అందిస్తుండగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర వారు నిర్మాణం వహిస్తున్న ఈ చిత్రం ఈ ఆగస్ట్ 25న గ్రాండ్ గా రిలీజ్ కాబోతుంది.



## సమంత అలా ఎందుకు పోస్ట్ చేసింది?



సౌత్ ఇండియా స్టార్ హీరోయిన్ సమంతా దశాబ్దకాలం పాటు స్టార్ హీరోయిన్ గా చక్రం తిప్పింది. తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ ని క్రియేట్ చేసుకుంది. ఇప్పటికి స్టార్ హీరోయిన్ రేంజ్ లోనే ఆమె హవా కొనసాగుతోంది. అయితే గతం లో మాదిరిగా కాకుండా ప్రస్తుతం ఆమె ఫోకస్ అంతా బాలీవుడ్ చిత్రాల పైన ఎక్కువ ఉంది. అది కూడా డిజిటల్ స్పేస్ లో తనకంటూ ప్రత్యేకమైన బ్రాండ్ క్రియేట్ చేసుకోవాల ని అనుకుంటున్నారు. ప్రస్తుతం ఈ అమ్మడు తెలుగు లో విజయ్ దేవరకొండకి జోడీ గా ఖుషి మూవీ లో నటిస్తోంది. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ షూటింగ్ ఫైనల్ స్టేజ్ లో ఉంది. ప్రస్తుతం ప్యాచ్ వర్క్ జరుగుతుందని తెలుస్తోంది. తాజాగా ఈ అమ్మడు ఇన్ స్టాగ్రామ్ లో క్యార్ వ్యాన్ లైఫ్ ఇంకా మూడు రోజులు మాత్రమే అని పోస్ట్ పెట్టింది. ఈ పోస్ట్ సోషల్ మీడియా లో విపరీతంగా వైరల్ అయ్యింది. అలాగే మరో పోస్ట్ లో సెల్ఫీ షేర్ చేసి ఆరు నెలల నుంచి చాలా కష్టతరంగా ఉందని. అయితే ఫైనల్ గా పూర్తిచేసినందుకు సంతోషంగా ఉంది అంటూ చెప్పుకొచ్చారు. ఖుషి మూవీ కంప్లీట్ చేస్తున్న సమంత మరో వైపు సిటాడెల్ ఇండియన్ వెర్షన్ వెబ్ సిరీస్ కి కూడా వర్క్ చేస్తోంది. రీసెంట్ గా సెర్బియా లో ఈ వెబ్ సిరీస్ షూటింగ్ జరిగింది. ఇప్పుడు సినిమాల కి కొంతకాలం బ్రేక్ ఇచ్చి కంప్లీట్ గా విశ్రాంతి తీసుకోవాల ని సమంత భావిస్తుందని తెలుస్తోంది. అయితే ఇది పర్మినెంట్ కాదంట. ఒక ఏడాది పాటు పూర్తిగా ఆరోగ్యం పై దృష్టి పెట్టి మయోసైటిస్ నుంచి రికవరీ అయ్యే పని లో సామ్ ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాల నుంచి వినిపిస్తోంది. అయితే ఖుషి సినిమా కోసం ఆమె ప్రత్యేక ఇంటర్వ్యూలు మాత్రం ఇవ్వనున్నట్లు టాక్. నేరుగా ఈ సినిమా ప్రమోషన్ ఈవెంట్స్ లో పార్టిసిపేట్ చేసే అవకాశం ఉండకపోవచ్చు. అయితే సోషల్ మీడియా ద్వారా యాక్టివ్ గా ఉంటూ ఖుషి సినిమా ప్రమోషన్స్ యాక్టివిటీస్ లో కూడా ఇంటర్వ్యూల ద్వారా భాగామయ్యే ప్రయత్నం సమంత చేయనున్న నేపథ్యం లో ఆమె ఫ్యాన్స్ కి కొంత ఊరటని కలగొచ్చు అని భావిస్తున్నారు.

మాస్టర్ కీ టీవీ ఛానల్

మీడియాలో స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి ఆహ్వానం

మీ వార్తకు మీరే యజమాని..!

ప్రస్తుతం తెలుగు రాష్టాలలో ఉన్న టీవీ ఛానెల్స్ అన్నీ.. మూడు పొలిటికల్ పార్టీలుగా విడిపోయి వారు ఆయా పార్టీలకు అనుకూలమైన వార్తలను ప్రసారం చేస్తూ ప్రజల సమస్యలను పట్టించుకోవటం లేదు.

ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్కరి మనోభావాలను, సమస్యలను ప్రతీ రోజు మీరు పంపిన యెడల వాటిని మా ఛానెల్ ద్వారా ప్రసారం చేయబోతున్నాం.

ప్రతి పౌరుడికి మీడియా ద్వారా ఎంపవర్ చేయడమే మా ధ్యేయం. ఈ సాధికారత వల్ల ప్రజలు తమ సమస్యల పట్ల చైతన్యం కలిగి సమాజ శ్రేయస్సుకు చేయూతనివ్వగలుగుతారు.

ఇందుకు మీకు కలిగే లాభాలు :
1. సొంత సమస్యలు గాని, ప్రజా సమస్యలు గాని పరిష్కారం అయ్యే మార్గాలు.
2. నాయకునిగా ఎదిగే అవకాశం
3. మీ ద్వారా వచ్చే ప్రకటనలపై 50 - డిస్కౌంట్.
4. మీ పెట్టుబడి ఎక్కువ రేట్లు అయ్యే అవకాశం.

ఇందుకు మీరు చేయవలసిందల్లా వాటాదారునిగా చేరటమే.

మీరు మీ కుటుంబ సభ్యులందరూ కలిపి స్వతంత్ర్య యజమానిగా హక్కులు తీసుకోవడానికి రూ. 2 లక్షలు అంతకు మించిన విలువ చేసే వాటాలు తీసుకోవాలి.

మీకు కావాలంటే 2026 వ సంవత్సరం తర్వాత మీ వాటాలను మార్కెట్లో తిరిగి అమ్ముకునే అవకాశం ఉంటుంది.

ప్రస్తుతం కేబుల్ టీవీ ఛానెల్ గా ఉన్న మాస్టర్ కీ టీవీ త్వరలోనే శాటిలైట్ ఛానెల్ గా మారనుంది.

పతి ఒక్కరినీ భాగస్వామ్యులు కావాల్సిందిగా ఆహ్వానిస్తున్నాం. రాజ్యాధికార సాధనకు MAMలో భాగమైన మీడియాను బలోపేతం చేద్దాం.

రండి..! కదలి రండి..!

వివరాలకై సంప్రదించండి...

91549 58315 - 76600 27683

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.